
## రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తాం



2లో...

కోదాడ నవంబర్ 27 ప్రభాతవార్త: రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లాలోని కోదాడ డివిజన్లో బండపాలెం, నల్లబండగూడెం గ్రామాల్లో ఏర్పాటుచేసిన సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. బండపాలెంలో ఐకెపీ , నల్ల బండ గూడెం గ్రామంలో పీఏసీఎస్ వారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, తేమ శాతం కొలిచే యంత్రం ద్వారా ధాన్యాన్ని పరిశీలించారు.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 28, నవంబర్ 2024 | 16 పేజీలు


# హాస్టళ్ళకు అందని డైట్ ఛార్జీలు




**భువనగిరి, ప్రభాతవార్త :**

సంక్షేమ వసతి గృహాల నిర్వహణకు చెల్లించాల్సిన బిల్లులకు ఆరు నెలలుగా దిక్కుమొక్కు లేకుండా పోయాయి. ఫలితంగా సంక్షేమ అధికారులు అప్పుసప్పులు చేసి హాస్టల్‌లను నిర్వహించాల్సిన దుస్థితి నెలకొనడంతో భోజనాల తయారీలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కటిక పేదరికంలో మగ్గుతున్న పేద విద్యార్థులను అక్కున చేరుకుని కార్పొరేట్ స్థాయి కళాశాలలకు ధీటుగా విద్యాబోధనలు అందించాలనే లక్ష్యంతో శ్రీకారం చుట్టిన సంక్షేమ వసతి గృహాల నిర్వహణకు ఆరు నెలలుగా హాస్టల్ నిర్వహణ బిల్లులు అడ్రస్సు లేకుండా పోయాయి. ప్రభుత్వం ఒకవైపు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన వంటకాలు అందించాలనే బృహత్కర లక్ష్యంతో ఇటీవల కాస్మోటిక్ చార్జీల పెంపుకు శ్రీకారం చుట్టింది.

- అప్పులు చేసి నెట్టుకొస్తున్న వార్డెన్‌లు
- కాస్మోటిక్ ఛార్జీలది అదే తీరు
- భోజనాల తయారీలో లోపిస్తున్న నాణ్యత
- గత్యంతరం లేక తింటున్న విద్యార్థులు
- దాటవేత ధోరణి అవలంభిస్తున్న అధికారులు

2 లో..

వివరాలు 2 లో..



# దీక్ష దివస్‌కు సమాయత్తం

2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట: ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న భారత రాష్ట్ర సమితి పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో బీఆర్ఎస్ అధిష్టానం విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. అధికార పక్షానికి ప్రతిపక్షానికి మాటల యుద్ధం కొనసాగుతుంది. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వము పూర్తిస్థాయిలో విఫలమైందని ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇరు పార్టీ నాయకుల నడుమ మాటల యుద్ధం కొనసాగుతుంది.

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పూర్తయిన విస్తృతస్థాయి సమావేశాలు
- ప్రభుత్వ వైఫల్యాలపై పోరుకు సిద్ధం
- ప్రత్యేక కార్యాచరణ రూపొందించిన బీఆర్ఎస్
- భారీ స్థాయిలో దీక్షా దివస్ నిర్వహణకు నిర్ణయం



# బొందలగడ్డలుగా మారుతున్న సర్కారు భూములు

చింతపల్లి, 26నవంబర్, ప్రభాతవార్త: మండలంలో జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా వందల సంఖ్యలో రవాణా చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. కాసులకు కక్కుర్తిపడి కొందరు అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారు. ఫలితంగా ప్రకృతి సంపద కనుమరుగవుతోంది. చింతపల్లి మండలంలో మొరం, మట్టి వ్యాపారం జోరుగా సాగుతుంది. ప్రభుత్వాలు ఎన్ని నిబంధనలు అమలు చేసినా అక్రమ తవ్వకాలు ఆగడం లేదు.

- మొరం, మట్టి తోడేస్తున్నారు
- మండలంలో కనుమరుగవుతున్న ప్రకృతి సంపద
- యథేచ్ఛగా మొరం, మట్టి అక్రమ తవ్వకాలు
- అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో రవాణా
- అందినకాడికి దండుకుంటున్న అక్రమార్కులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

# దీక్ష దివస్‌కు సమాయత్తం

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్న నేపద్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బి ఆర్ఎస్ కంకణం కట్టుకొని పోరుబాటుకు సన్నద్ధమవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బి ఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు దీక్ష చేపట్టిన రోజును పురస్కరించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 29న భారీ స్థాయిలో దీక్ష దివస్ నిర్వహించేందుకు ఆ పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సమావేశాల్లో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులంతా దీక్షా దివస్ విజయవంతం పై ఫోకస్ పెట్టాలని పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. మంగళవారం మూడు జిల్లాల్లో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సాధనలో భారత రాష్ట్ర సమితి ప్రముఖమైన పాత్ర పోషించింది. పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహించేందుకు అప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గ్రామ గ్రామాన ఉద్యమాలు చేపట్టగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ప్రత్యేక తెలంగాణ కోసం నినదించారు. మలిదశ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సాధనకు యువత నడుం బిగించింది. వివిధ పార్టీల నేతలు కూడా ఉద్యమంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేశారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 2009 నవంబర్ 29న కెసిఆర్ దీక్షను చేపట్టి తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. తెలంగాణ ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వచ్చి ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారు. డిసెంబర్ 9న అప్పటికేంద్ర ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ప్రకటన వచ్చేలా ఏ విధంగా వ్యూహాన్ని రూపొందించి అమలు చేశారని విషయాలను ప్రతి ఒక్కరికి తెలియ పరిచే విధంగా జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున దీక్షా దివస్ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఆయా జిల్లాల్లోని ప్రతి గ్రామం నుండి యువత కదిలి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. గత రెండు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో బిఆర్ఎస్ నాయకులు అదే పనిలో ఉన్నారు. నాటి ఉద్యమ తీరు ఎలా ఉందో, ఆ పార్టీ అధినేత కెసిఆర్ ఏ విధంగా ఉద్యమంలో ప్రజలను, యువతను ఎలా భాగస్వామ్యం చేశారనే విషయాన్ని అందరికీ తెలిసేలా దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. దీక్షా దివస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణతో పాటు ఫోటో ప్రదర్శనలు చేపట్టనున్నారు. ఈ ప్రదర్శనలో తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చేపట్టిన దీక్ష, ఆ తర్వాత జరిగిన ఆందోళనలు అందుకు సంబంధించిన పరిణామాలు తదితర అంశాలను ఫోటో ప్రదర్శనలో ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కార్యాచరణను రూపొందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా రెండు పర్యాయాలు బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చింది. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా దీక్షా దివస్ సందర్భంగా ప్రజలకు వివరించనున్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారం, రైతు బంధు పథకము, రుణమాఫీ, మన ఊరు మనబడి, గురుకుల పాఠశాలల ఏర్పాటు, ప్రత్యేక గ్రామపంచాయతీల ఏర్పాటు, లంబాడి తండాల గ్రామపంచాయతీల ఏర్పాటు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసిన విషయాలను ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయనున్నారు. తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను ఆవిష్కరించనున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29 ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నందున దీక్ష దివస్ ను ఘనంగా జరపనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం వరకు ఎలాంటి విమర్శలు చేయకుండా ఉన్న కేసీఆర్ ఇక ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధమవు తున్నారని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు అసంతృప్తి ఏర్పడుతుందని తిరుగుబాటు చేసే సమయం దగ్గర పడిందని టిఆర్ఎస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఇప్పటివరకు కార్యాచరణ చేపట్టని బి ఆర్ ఎస్ దీక్ష దివస్ రోజున ప్రత్యేక కార్యాచరణతో కాంగ్రెస్ వైఫల్యాలపై పోరుకు సిద్ధమవుతుంది. మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయించుకుంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా ముందుకు వెళుతుంది. గ్రామస్థాయిలో కార్యకర్తల్లో ఉన్న నైరాశ్యాన్ని పోగొట్టి ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు దీక్ష దివస్ ఎంతగానో దోహదపడుతుందని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. గ్రామస్థాయిలో అధికార పార్టీకి గట్టి పోటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలంటే ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేపట్టి బిఆర్ఎస్ శ్రేణుల్లో బలాన్ని పెంచేందుకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం తోడ్పడుతుందని భారత రాష్ట్ర సమితి నాయకులు అంటున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి చాటేలా నిర్వహించే దీక్ష దివస్ విజయవంతానికి పార్టీ శ్రేణులు అంతా ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగి విజయవంతానికి సహకరించాలని ఆ పార్టీ నాయకులు కోరుతున్నారు.

# హాస్టళ్ళకు అందని డైట్ ఛార్జీలు

మొదటి పేజీ తరువాయి..

ఆశయం ఎంతో మంచిదైనప్పటికి క్షేత్రస్థాయిలోకి మాత్రం నెలల తరబడి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాలకు కాస్మోటిక్, డైట్ చార్జీలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 15 ప్రీ మెట్రిక్ వసతి గృహాలు కొనసాగుతుండగా అందులో 10 బాలుర, 5 బాలికల వసతి గృహాలు కొనసాగుతున్నాయి. దీని నిర్వహణకు గాను విద్యా సంవత్సరం దశలో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలకు సుమారుగా రూ.13,37,158లు చెల్లించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కంటి తుడుపుగా ఇచ్చిన ఈ నిధులతో విద్యాసంవత్సరం ప్రారంభంలో మౌళిక వసతుల మరమ్మత్తులు కోసం ఏ మూలకు సరిపోలేదు. అధికారుల పర్యవేక్షణలో ఎక్కడ తమకు చివాట్లు ఎదురవుతాయోనని దొరికిన చోటెల్లా అప్పుసప్పులు చేసి హాస్టల్ పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేశారు. వాస్తవంగా ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి 3 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు డైట్ చార్జీలు కింద నెలకు రూ.950లు, 8 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు రూ.1100లు, ఇంటర్, ఆపై చదివే విద్యార్థులకు రూ.1500ల చొప్పున సబ్బులు, నూనెలకు బాలురకు రూ.50ల చొప్పున, హెయిర్‌కటింగ్‌కు రూ.12లు చొప్పున, బాలికలకు 3 నుంచి 7వ తరగతి చదివే వరకు రూ.55ల చొప్పున, 8 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు నెలకు రూ.75ల చొప్పున ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. దశాబ్దాల తరబడి నుంచి ప్రభుత్వం ఈ డైట్ చార్జీలను అమలు చేస్తుండడంతో విద్యార్థులకు నాణ్యమైన వంటలు అందడం లేదని, భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ప్రతిష్టాత్మకంగా బ్యాంకు బిల్లుల పెంపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు, 950 నుంచి 1330 వరకు, 8 గంటల తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.1100ల నుంచి రూ.1540 వరకు, ఇంటర్ ఆపై విద్యార్థులకు నెలకు రూ.1500ల నుంచి రూ.2100 వరకు, సబ్బులకు, నూనెలకు 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు రూ.175లు, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.275 చొప్పున బాలికలకు, 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు రూ.150లు, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.200ల చొప్పున బాలురకు కాస్మోటిక్ బిల్లులు చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసి నెల రోజులు గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏ ఒక్క వసతి గృహానికి గత 6 నెలల నుంచి డైట్, కాస్మోటిక్ చార్జీలు అందడం లేదని తెలుస్తుంది. దీంతో సంక్షేమ వసతి గృహాల నిర్వహణ అధికారులు గత్యంతరం లేక అప్పులు చేసి కిరాణా సామాగ్రిని కొనుగోలు చేస్తూ నెట్టుకొస్తున్నారు. ఫలితంగా భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నాయన్న ఆరోపణలు సైతం కొన్ని వసతి గృహాల్లో వినిపిస్తున్నాయి. ఇటీవల మోత్కూరు మండలం ఉడికి, ఉడకని అన్నం నీళ్ళ చారుతో తినలేమంటూ వసతి గృహాల విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం పాఠకులకు విధితమూ. కాగా .. ఇదే బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5 కళాశాల వసతి గృహాలు, 5 రెసిడెన్షియల్ పాఠశాలలు కొనసాగుతున్నప్పటికి వాటికి కూడా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 3 మైనార్టీ గురుకుల పాఠశాలలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 వసతి గృహాలు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 19 హాస్టల్‌లు కొనసాగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదేవిధంగా బీసీ సంక్షేమ హాస్టల్‌లో అందులో 10 వసతిగృహాలకు, అందులోని 5 గృహాలకు పక్కా భవనాలు లేకపోవడంతో అరకొర సౌకర్యాలతో కొనసాగుతున్న అద్దె భవనాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ స్థాయి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడంతో పాటు నిలువ నీడ లేని నిరుపేద విద్యార్థులు వసతి గృహాల్లో ఉండి విద్యబోధన చేసుకునేలా ప్రభుత్వం హాస్టల్‌ల నిర్వహణకు సమూల మార్పులకు శ్రీకారం చుట్టినా యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం నెలల తరబడి వసతి గృహాల నిర్వహణకు డైట్ చార్జీలతో పాటు కాస్మోటిక్ బిల్లులు నిలిచిపోయినా సంబంధిత అధికారులు చొరవ చూపడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లా కలెక్టర్ లక్ష్యాలకు అనుగుణంగా బకాయి డైట్, కాస్మోటిక్ బిల్లులను సకాలంలో విడుదల చేసి పేద విద్యార్థులకు కడుపు నిండేలా నాణ్యమైన భోజనాలను అందించేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచిచూడాల్సిందే.





# రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తాం



మొదటి పేజీ తరువాయి..

బండపాలెంలో ఐకెపి , నల్ల బండ గూడెం గ్రామంలో పిఏసిఎస్ వారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, తేమ శాతం కొలిచే యంత్రం ద్వారా ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నడుస్తుందన్నారు ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు ,రైతులు తమ పంట చేతికొచ్చిన తర్వాతనే కోతలు కోయాలని, ముందుగా కోయడం వలన తాలు శాతం ఎక్కువగా ఉంటుందని రైతులు గమనించాలని కోరారు. కొనుగోలు సెంటర్లోని గన్ని బ్యాగులను పరిశీలించారు. రైతులను కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .బండపాలెం మిల్లులకు రవాణా చేయుటకు పెద్ద లారీలు కావాలని రైతులు కలెక్టర్ కోరారు కలెక్టర్ వెంటనే ధాన్యం రవాణా కొరకు లారీలను అలాగే హమాలీల సంఖ్యను పెంచాలని ఆర్డిఓ సూర్యనారాయణను ఆదేశించారు. సన్నధాన్యం బోనస్ 500 రూపాయలు కూడా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు రైతుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు అనంతరం బండ పాలెం లో గల పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు పూజారులు వేదమంత్రాలతో కలెక్టర్ కు స్వాగతం పలికి దర్శన అనంతరం దేవాలయ పూర్తి చరిత్రను వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఏవో రజిని ,ఏఈఓ సిఈఓ లు పాల్గొన్నారు.

# బొందలగడ్డలుగా మారుతున్న సర్కారు భూములు

మొదటి పేజీ తరువాయి..

యదేచ్ఛగా మట్టిని తోడేస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ శివారులో గత మూడు రోజుల నుండి హిటాచి,టిప్పర్ల ద్వారా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రవాణా జోరుగా సాగిస్తున్నారు.మండల కేంద్రంలోని మైసమ్మ దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వెంచరుకు పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా జోరుగా సాగుతోంది.దీంతో ప్రకృతి వనరులు కరిగిపోతున్నాయి.వాహనాలను ఎవరైనా పట్టుకుంటే ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులకు చెప్పి వాహనాలను విడిపించుకుంటున్నారు. మండల వ్యాప్తంగా ఈ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతున్నా అధికారులు మాత్తం రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. నసర్లపల్లి భూముల్లో జోరుగా తవ్వకాలు: చింతపల్లి మండల పరిధి నసర్లపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టిని తోడి ప్రైవేట్ వెంచర్లకు అమ్ముకుంటున్నారు.పట్టా భూముల్లో చదును చేస్తున్నామని ప్రభుత్వ భూముల్లో మొరం,మట్టిని రాత్రి పగలు తేడా లేకుండా పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా ప్రైవేట్ వెంచర్లకు అమ్ముకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.దీంతో కొండలు ,గుట్టలు మాయం అయ్యి ప్రకృతి సంపద కనుమరుగవుతోంది.రాజకీయ నాయకుల అండదండలతో మట్టి వ్యాపారుల రాజ్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అదేంటని ప్రశ్నించినవారిపై మా వెనక పెద్ద నేత ఉన్నాడు, మమల్ని ఏమీ చేయలేరని,మీ అంతు చూస్తామని వ్యాపారులు విలేకరులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. గుట్టలు గుల్ల: మండలంలోని చింతపల్లి ,కుర్మేడు,నసర్లపల్లి,ప్రశాతపురి తండా,మధునాపురం చౌలతండా ఎర్రమట్టి తండా,తదితర గ్రామాలలో గుట్టలు కనుమరుగవుతున్నాయి. మండలంలోని మాల్ ,కుర్మేడ్,చింతపల్లి,తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వెంచర్లకు మట్టిని తరలిస్తున్నారు.అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో మట్టి మాఫియా చెలరేగిపోతుంది.అధికారుల అండదండలతో తమ అక్రమ మట్టి వ్యాపారాన్ని మండలంలో జోరుగా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వ ,ప్రైవేట్ భూముల్లో జోరుగా త్రవ్వకాలు చేపడుతూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# పోకల వెంకటేశ్వర్లుపోటు ప్రసాద్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

పోకల వెంకటేశ్వర్లు. సిపిఐ, ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సంతాపం

**గరిడేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త :.** ఖమ్మం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన గడేపల్లిలో సిపిఐ మండల సమితి ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పూకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్న వయసు నుంచి కమ్యూనిస్టు ఉద్యమం బాట పట్టి రాష్ట్రస్థాయిలో ఎదిగిన పోటు ప్రసాద్ వేకువజాములో వాకింగ్ చేస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం ఎంతో బాధాకరమని అన్నారు. పోటు ప్రసాద్ ప్రస్తుతం ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శిగా కొనసాగుతున్నారని పోటు ప్రసాద్ గరిడేపల్లి మండలం సీనియర్ సిపిఐ నాయకులు స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు పోటు రాఘవులు కుటుంబంలో జన్మించి చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు ఉద్యమం కోసం పనిచేసే ఈరోజు ఆకస్మికంగా చనిపోవడం ఎంతో విచారకరమని పేర్కొన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ లో అంచ లంచెలుగా ఎదిగి, రెండు సార్లు ఏకగ్రీవంగా ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి గా ఎన్నికై ప్రస్తుతం ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి గా పనిచేస్తుండడం ఎంతో గర్వకారణం అన్నారు ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేస్తూనే,రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర ఏఐటీయుసి నాయకులుగా పోటు ప్రసాద్ బాధ్యతలు నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ లో పనిచేసి విద్యార్థి ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా పోటు ప్రసాదు కీలకంగా పనిచేశారని,హైదరాబాదులో జరిగిన విద్యుత్ ఉద్యమం పోరాటంలో పోలీసులతో దెబ్బలు తిని,గుర్రాలతో తొక్కించి గాయపరిచినా ఆ రోజుల్లో ధైర్యంగా పోలీసులని ఎదుర్కొని అరెస్టయ్యారని తెలిపారు. దీంతోపాటు భూ





సమస్యల పై అప్పటి సిపిఐ ఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, రాఘవులు నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో వారిని ఆదర్శంగా తీసుకొని ఖమ్మం జిల్లాలో భూ సమస్యలపై పోరాటాలు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి గా ఎన్నికైన అనంతరం,ఖమ్మంలో పార్టీ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ పెట్టి అనేకమందికి పార్టీ పట్ల, ఇతర విద్య అంశాల పట్ల అవగాహన కల్పించడమే కాక, ఇప్పటికీ విద్యార్థి యువజన సంఘాలకు దిశా దశ నిర్దేశించడంలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఆయన కుటుంబం లోని అందరూ కూడా పేద ప్రజల కోసం పోరాడి అమరులైన వారేనని,ఆయన తండ్రి రాఘవయ్య గారు అనేక సంవత్సరాలు జైలు జీవితం అనుభవించారని . ఆయనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేశారన్నారు ,పోటు ప్రసాద్ నాయనమ్మ ఎర్రమ్మ తెలంగాణ రజాకార్లు, పోలీసులు పెట్టిన బాధలకు ఊరు విడిచి ఆంధ్రాలో తల దాచుకోవాల్సిన పరిస్థితి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆస్తులు అన్ని కరిగిపోయినా పోటు ప్రసాద్ ఉత్తమ కమ్యూనిస్టు గానే ఉన్నారాని ఆయన సోదరి పోటు కళావతి పార్టీలో కీలకంగా పనిచేస్తూ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షు రాలుగా పని చేస్తుందన్నారు. పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులు అందరితోపాటు ఆయన మేన కోడలు కూడా కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ నేటికీ చురుకుగా పాల్గొంటు న్నారని తెలిపారు. పుస్తకాలు చదవడం, విషయాలపై అవగాహన పెంచుకోవడంలో పో టు ప్రసాద్ మంచి నైపుణ్యత గల వ్యక్తిని తెలిపారు . సైదాంతిక సమస్య వచ్చినప్పుడు చాలా గొప్పగా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఇతరులకు చెప్పి ఒప్పించడంలో ఎంతో నేర్పరిగా గుర్తింపు తెచ్చు కున్నారన్నారు. 60 సంవత్స రాలు నిండకుండానే పోటు ప్రసాద్ ఆకస్మిక మరణం వామపక్ష పార్టీలకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ మండల సమితి, ఎస్టీ ఉపాధ్యాయులు సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సంతాప సభలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, పోటు పూర్ణచందర్ రావు, మామిడి శ్రీను, చేవ్వా వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, బిల్లా కనకయ్య, బాదే సందీప్,పందిరి నాగయ్య, వేశాల ఆంజనేయులు,స్టేట్ టీచర్స్ యూనియన్ ,రాష్ట్ర నాయకులు రేజు సత్య నారాయణ, గరిడేపల్లి మండల అధ్యక్షులు మీసాల నర్సింహా రావు, ప్రధాన కార్యదర్శి గొర్రె నాగరాజు, కట్టా బాలస్వామి, కోటగిరి శివ్వయ్య బూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


# హాలియాలో మహా పడిపూజ

## శోభయానంగా మండపాల అలంకరణ

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 27:*



నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి స్వామి ఆధ్వర్యంలో బుధవారం హాలియాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహా పడిపూజ శోభాయానంగా కనివిని ఎరుగని రీతిలో భారీ సినీ సెట్టింగ్ మండపాలతో నిర్వహించారు. తాంత్రిక స్వామి సత్యనారాయణ గురుస్వామి పడిపూజను మంత్ర ఉచ్చరణతో ఘనంగా తంతు చేపట్టారు. కోనసీమకు చెందిన రాజేష్ కళాబృందం ఆలపించిన పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వాములు కూడా ఉత్సాహంగా కోరస్ పలికారు. ఒక శివ భక్తుడు శివుని అవతారంలో తాను నృత్యం చేస్తూ స్వాములను ఉత్సాహ పరిచారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సుమతి దంపతులు వేడుకల్లో పాల్గొని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జైవీర్ కుమారుడు శివారెడ్డి కూడా మాల వేసుకుని తండ్రితో పాటు పూజ నిర్వహించారు. స్వాములకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గురు స్వాములు మేడేపల్లి మోహన్ రావు, గౌని రాజ రమేష్ యాదవ్, ఉపేందర్ రెడ్డిలు ఏర్పాటు సమీక్షించారు. సుమారు 3000 మంది స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి లింగారెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రాజాప్రసాద్, చిట్టిపోలు యాదగిరి, చింతల చంద్ర రెడ్డి, అంకతి సత్యం, ఆంజనేయులు, రామేశ్వరి, ప్రవీణ్ రెడ్డి, సాగర్ రెడ్డి, చంద్రశేఖర్, పబ్బు యాదగిరి, భాస్కర్ నాయక్, కృష్ణా నాయక్, పొదిలి కృష్ణ, వెంపటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత, పిల్లలు కనిపించుట లేదని ఫిర్యాదు

– కేసు నమోదు చేసిన పోలీసులు

**హుజూర్‌నగర్‌టౌన్/హుజూర్‌నగర్ రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ మండలంలోని లకారంకు చెందిన వివాహిత జడ అనూష (25), ఆమె ఇద్దరు పిల్లలు కుమారుడు సందీప్ (6), మల్లీశ్వరి (4)లు కని పించడం లేదని అనూష భర్త జడ నాగరాజు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపారు. ఈనెల 26న పొలం పనులకు భర్త నాగరాజు వెళ్లగా అ నూష తన ఇద్దరు పిల్లలను తీసుకొని చెప్పా పెట్టకుండా ఎటో వెళ్లిపోయిందని తెలిసిన చోట్ల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో తమకు నాగరాజు ఫిర్యాదు చేసి నట్లు ఎస్ఐ తెలిపారు. ఆచూకీతెలిసినవారు హుజూర్‌నగర్ ఎస్ఐ నెం. 8712686051 కు కాల్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి ఇరువురికి గాయాలు

*కోదాడ నవంబర్ 27 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందగా ఇరువురు గాయాల పాలైన సంఘటన చోటు చేసుకుంది రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామానికి చెంది న తాళ్లూరు శేషగిరిరావు( 72) చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద తన మోటార్ సైకిల్ పై కూర్చొని రోడ్డు పక్కన ఆగి ఉండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళుతున్న కారు డ్రైవర్ బొమ్మ అఖిల్ కారును అజాగ్రత్తగా నడిపి రోడ్డు క్రాస్ చేస్తున్న టీవీఎస్ ఎక్సెల్ కు టక్కరిచ్చి అదుపుతప్పి శేషగిరిరావును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శేషగిరిరావు తలకు మరియు కాళ్లకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. టీవీఎస్ ఎక్సెల్ మీద ప్రయాణిస్తున్న పిల్లుట్ల వెంకటేశ్వర్లు మరియు అతని భార్య జయమ్మకు గాయాలు కావడంతో కోదాడలోని వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు . మృతుని అల్లుడు శ్రీమన్నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భార్యపై కత్తితో భర్త దాడి

*దేవరకొండ, ప్రభాతవార్త, నవంబర్ 27:*



గత కొద్ది రోజులుగా కుటుంబ తగాదాలు మనసులో పెట్టుకున్న భర్త కత్తితో భార్య మెడపై గాయపరిచిన సంఘటన మండలంలోని పడమటి పల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్న సమయంలో చోటుచేసుకుంది. సీఐ నరసింహులు తెలిపిన వివరాల మేరకు నిందితుడైన కిన్నెర బాలరాజు వేరే యువతితో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయని. ఈ గొడవల నేపథ్యంలోనే బాలరాజు మనసులో పెట్టుకొని తన భార్య అరుణపై చికెన్ కట్ చేసే కత్తితో దాడి చేసి మెడపై నరికి హత్యా ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. బాధితురాలు అరుణ తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు,


CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SAPAVATH BHARATHI W/O Late SAPAVATH BALAJI As per Passport No.Y7397587, Residing At 2-132, Jethya thanda, Bogguladona Post,Gundlapally Mandal Nalgonda Dist. my deceased husband name was Sabavath Balu, Which was mention in my Adhar Card No: 584256794154 And his name mention as SABAVATH BALOJI as per Death Certificate No: 66419903 Hence i am requesting the Concerned authorities the a bove mentioned three names SABAVATH BALU,BALAJI SAPAVATH and SABAVATH BALOJI are pertaining to my husband only, all the three names are one and same as per Affidavit no-39AA688607 Dt-23/11/2024 for all future purposes.

(Ro.No.32651)

★ I, SAPAVATH BHARATHI As per Passport No. Y7397587 W/O Late SABAVATH BALU Residing At 2-132, Jethya thanda, Bogguladona Post, Gundlapally Mandal Nalgonda Dist, I have Changed my Name to SABAVATH BHARATHI As per Adhar Card No: 584256794154 also Pan Card No: NAIPS8757R and As per Affidavit No-39AA688607 Dt-23/11/2014 for all future purposes.

(Ro.No.32504)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కోదాడ నవంబర్ 27 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాధనలో సముచిత పాత్ర పోషించిన మలిదశ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి చిన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ప్రభుత్వం హామీలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తూ సూర్యాపేట నుండి భద్రాచలం కు బయలుదేరిన ఉద్యమకారుల పాదయాత్రకు స్థానిక ఉద్యమకారులతో కలిసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నుండి భద్రాచలం వరకు ఉద్యమ నేపథ్యాన్ని తెలుపుతూ స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పిస్తూ పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని, 250 గజాల స్థలం కేటాయించాలని, పింఛన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధనలో వేలాదిమంది ఉద్యమకారులు తమ జీవితాలను త్యాగం చేయటంతో పాటు జైలు పాలయ్యారని గుర్తు చేశారు..



వారి త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ ఉదయగిరి కన్నెగంటి నరసింహారావు రమేష్ పాదయాత్ర బాధ్యులు అంజిరెడ్డి అమ్మనాయక్ గోపి సోమయ్య గంగయ్య వెంకన్న రహమనాలి తోపాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# వెండి పంచహారతి బహుకరణ

నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త.



స్థానిక వీరాంజనేయ స్వామి దేవాలయానికి నడిగూడెం గ్రామానికి చెందిన బుస మహేష్ ,సులోచన కుమార్తె దివ్యశ్రీ బుధవారం వెండి పంచ హారతిని దేవాలయానికి బహుకరించారు ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు వెండి పాత్రలో పంచ హారతి ఇచ్చారు కార్యక్రమంలో సాయి సంతోష్ సత్యనారాయణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పథకాలపై కళా ప్రదర్శన

నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త.



ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బుధవారము కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు. వల్లపురం, రామాపురం గ్రామాలలో ఆరు గ్యారెంటీ ల పై కళా ప్రదర్శనలు నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, 2 లక్షల రూపాయల రుణమాఫీ, ఉచిత కరెంటు తదితర పథకాల అమలుపై పాటల రూపంలో ప్రదర్శన నిర్వహించి ప్రజలకు వివరించారు. నడిగూడెంలో కూడా కళాకారులు ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. సంవత్సర కాలంలో ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టారు. జిల్లావ్యాప్తంగా ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుండి మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపీ ఓ విజయ్ కుమారి, సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సాయి, గద్దం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, దప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, గజ్జి మంజుల, సిరిపాంగి రాధ, మల్లెపాక శిరీష, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త.

నడిగూడెం మండలం సిరిపురం,నారాయణపురం గ్రామంలో ఈనెల 29న సూర్యపేట లో జరిగే సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని బుధవారంప్రచారం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ నారాయణపురం గ్రామములో ఒక కిలోమీటర్ రోడ్డు అధ్వానంగా తయారయ్యిందన్నారు. నిత్యం ఈ రహదారి మీద రద్దీ ఎక్కువగా ఉంటుందని పాదా చారులు కూడా నడవలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు రోడ్డుమీద ఎన్నోసార్లు యాక్సిడెంట్లు అయినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ తీసుకొని వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి రోడ్డు నిర్మాణము చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గుంతలతో నిండి పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా వెంటనే బీటీ రోడ్డు నిర్మాణము చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు పసుపులేటి నాగమణి, శాఖ కార్యదర్శి పసుపులేటి వెంకటేశ్వర్లు, మహేష్ అంజయ్య, వెంకన్న, పద్మ, సుజాత, ధనమ్మ, లచ్చమ్మ, నాగలక్ష్మి, టీ రామయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గది బోధన పరిశీలన

నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త.



నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మండల విద్యాధికారి బి.ఉపేందర్ రావ్ పాఠశాలను సందర్శించి తరగతి గది బోధన ను బుధవారం పరిశీలించారు. తర్వాత గదిలో టిఎల్ఎం ఉపయోగిస్తున్నారా లేదా లెసన్ ప్లాన్లు రాస్తున్నారా? లేదా? బోధన ఏ విధంగా చేస్తున్నారు విద్యార్థులకు ఇంటి వద్ద ఇంటిపని ఇస్తున్నారో లేదో పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. డైలీ విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ ప్రతిరోజు 10:30 వరకు ఎంఆర్సి స్టాఫ్ కు తెలియజేయగలరు అని ఉపాధ్యాయులకు సూచించారు మరియు మధ్యాహ్న భోజనం వండే వంట వారికి బియ్యంను, కూరగాయలను బాగా కడిగి శుభ్రంగా ఉండే ప్రదేశాలలో వంట చేయాలని తెలియజేశారు. వారానికి మూడు గుడ్లు వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి నందిగామ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు వెంకటాచారి, నారాయణరావు, ప్రమీల, రజిని, నరేంద్ర, కృష్ణవేణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాల పరిసరాలలో చదును చేయాల్సిన శిధిల భవనం మట్టి తరలింపు


## పట్టించుకోని అధికార యంత్రాంగం

**మునగాల నవంబర్ 27 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ప్రభుత్వ



వైద్యశాల ఆవరణలో శిథిలావస్థకు చేరిన పురాతన ఆర్ అండ్ బి అతిథి గృహం శిధిలాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధికారులు మంగళవారం నుండి కూల్చివేసే పనులు ప్రారంభించడం జరిగింది, పురాతన శిథిల భవనం నుండి కూల్చివేసిన మట్టి ఇటుకలు రాళ్లురప్పల కుప్పలను వైద్యశాల లోతట్టు ప్రాంగణంలోనే చదును చేయకుండా సదరు వ్యక్తులు, జెసిబి ట్రిప్పర్ల ద్వారా వేరొక ప్రాంతానికి తరలించారు . వైద్యశాల ఆవరణమంతా జాతీయ రహదారి హైవే సర్వీస్ రోడ్డుకు లోతట్టుగా ఉండడంతో భారీ వర్షాలు కురిసినప్పుడల్లా రోడ్డుపైన వర్షపు నీరు వైద్యశాల ఆవరణంలోనికి వచ్చి వైద్యశాల పరిసరాలు బురదమయం అవుతుండగా పురాతన భవన శిలాల మట్టిని వైద్యశాల ఆవరణలో చదును చేయకుండా ట్రిప్పర్ల ద్వారా వేరొక ప్రాంతానికి తరలించడం ఏమిటని గ్రామానికి చెందిన పలువురు ప్రశ్నిస్తున్నారు, మండల కేంద్రంలో నిర్మించిన వైద్యశాల ముందు శిథిలాల మట్టిని చదును చేయకుండా వైద్యశాల అవసరాలకు ఉపయోగించకుండా వేరొక ప్రాంతానికి తరలించడంపై మండల స్థాయి అధికారులు సైతం నోరుమెదకపోవటం ప్రతి ఒక్కరిని విస్మయానికి గురిచేస్తుంది. దీనిపై సంబంధిత జిల్లా అధికారులు సమగ్ర చర్యలు చేపట్టి మట్టి తరలించిన సదరు వ్యక్తులను చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# మాదకద్రవ్యాలకు అలవాటు పడవద్దు



**నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త.** మండలంలోని కాగిత రామ చంద్రపురం ఉన్నత పాఠశాలలో బుధవారం యాంటీ డ్రగ్స్ , సైబర్ క్రైమ్స్ పైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడవద్దు అని గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ కు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసుకో వద్దన్నారు. ఓటిపి ఎవరికి చెప్పవద్దని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా నెంబర్ అడుగుతే చెప్పవద్దన్నారు. సమస్యలు ఏర్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1930, 100 కు కాల్ చేసి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాలమూరు రైతు పండుగను విజయవంతం చేయాలి

మునగాల నవంబర్ 27 ప్రభాతవార్త



ఈనెల 28,29,30 తేదీలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలమూరులో జరిగే రైతు పండుగ మహాసభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న సంవత్సరకాలం లోపే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందని ఆయన అన్నారు. పాలమూరులో జరిగే మహాసభలో పలువురు రైతులు వ్యవసాయ రంగానికి సంబంధించి సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మహసభను విజయవంతం చేయవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై, పార్టీ సానుభూతి పరులపై ఉందన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య ,పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, అయ్యా ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరమశివునికి అన్నాభిషేకం, సాలగ్రామదానం

*నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త*



కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి.కార్తీక మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పరమశివునికి పంచామృతాభిషేకములు, పూజార్చనలు నిర్వహించిన అనంతరం బుధవారంను పురస్కరించుకుని పరమేశ్వరునికి వైభవంగా అన్నాభిషేకం, ద్వాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని ఉసిరిచెట్టు క్రింద శ్రీలక్ష్మీ నారాయణులకు అభిషేకం, అష్టోత్తరంను ఉసిరి కాయలతో నిర్వహించారు మహిళాభక్తులు.అనంతరం సామూహిక సాలగ్రామ దానం చేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ దంపతులు, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతులు, ధర్మకర్తలు భక్తులు జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, వేముల లక్ష్మి, మేడబోయిన మంగ, రాజపాక సుజాత, భారతమ్మ, మమతా,జెరిపోతులభరత్, మల్లెపల్లబోయిన శ్రీనివాస్, కాలురాం దంపతులు, సంతోష్,అన్నాభిషేకం దాత కురిమిళ్ళ రఘు తదితర భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ పట్ల దాశరధికి ఉన్న భక్తికి సముచిత స్థానం కల్పించాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త*



" తెలంగాణ తల్లి " అని మొట్టమొదటి సారిగా కొనియాడిన కవి, సినిమా పాటల రచయిత, కథా - నవలా రచయితగా, నాట ఇకాంగ్రెస్ ప్రభుత్వంలో ఆస్థానకవిగా దాశరధి కృష్ణమాచార్యుల సాహిత్య ప్రస్థానం అనిర్వచనీయమని అంతటి మహాకవి మలిదశ ఉద్యమకాలంలో బలంగా వినిపించిన నినాదాలైన "నా తెలంగాణ కోటి రతనాల వీణ", "నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" అనే పద్య కవితా పంక్తులను డా॥బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహ శిలా ఫలకంపై పొందుపరిచి దాశరధికి సముచిత స్థానం కల్పించవారమవుతామని తెలుగు పరిశోధక మండలి చైర్మన్ మహాకవి దాశరధి శతజయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ డా॥నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శికి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు.కార్యక్రమంలో దాశరధి కుటుంబ సభ్యులు దాశరధి ఇందిర, గౌరీశంకర్, వంగిపరప్పు,మహాకవి దాశరధి శతజయంతి ఉత్సవ కమిటి కార్యవర్గం అనంతోజు మోహన్ కృష్ణ, డా.యడవెల్లి సైదులు, పల్లె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా రమేష్

*జనగామ టౌన్, నవంబరు 27 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. జీసీడీఓ గౌసియాబేగం, ఇతర సంబంధిత విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం ప్రపంచానికే స్ఫూర్తి దాయకం

*నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త*

డా॥బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తి అని కొనియాడారు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి అన్నారు.మంగళవారం భారత



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఆఫీసర్ నీలకంఠం శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ముఖ్య అతిథిగా , మద్దిలేటి విశిష్ట అతిథిగా హాజరయి మాట్లాడారు.రాజ్యాంగం యొక్క పటిష్టమైన విధానాల వల్ల దేశంలో అణగారిన వర్గాలకు అన్ని వసతులు అందుతున్నాయి.సామాన్యుడు కూడా రాజు అయ్యే స్థితి వచ్చిందని అన్నారు.భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు విధుల పట్ల విద్యార్థులందరూ బాధ్యతాయుతంగా మెలగాలని రాజ్యాంగం ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు.అతిపెద్ద లిఖిత సామ్యవాద ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగం కలిగి ఉన్న భారత దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అన్నారు.అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత ప్రియాంబుల్‌ను ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపల్ డా॥రమణారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ స్వప్న, డా॥ఆనంద్, ఎన్ఎస్ఎస్ సిబ్బంది హరికిషన్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

*జనగామ టౌన్, నవంబరు 27 ప్రభాతవార్త :*



మార్కెట్‌కు రైతులు తీసుకవచ్చిన ధాన్యంను వేచి చూడకుండా తేమశాతం పరిశీలించి వెంటనే కాంటా పూర్తిచేసి ఓపీఎంఎస్‌లోనమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా మార్కెట్‌లో రైతులు ఆరబోసిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి ఎక్కువరోజులు రైతులు వేచి చూడకుండా తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తి చేసి ఓపీఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రం ద్వారా జరిగిన కొనుగోళ్ల గురించి కలెక్టర్ నిర్వాహకులను వివరాలు అడగగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో 11,608క్వింటాళ్ళ దొడ్డురకం ధాన్యంను 176మంది రైతులనుంచి కొనుగోలు చేసి మిల్లుకు పంపించడం జరిగిందని, అలాగే 1069.60క్వింటాళ్ళ సన్నధాన్యం 22మంది రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లుకు పంపించడం జరిగిందని, రైతుల అందరికి కూడా సకాలంలో డబ్బులుకూడా చెల్లించడం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. ఈకార్యక్రమంలో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం నరేందర్, డీటీసీఎస్ శ్రీనివాస్, ఐకేపీ సీసీ శ్రీనివాస్, కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జి దేవేంద్ర, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైల్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

*జనగామ టౌన్, నవంబరు 27 ప్రభాతవార్త :*

జనగామలోని సబ్‌జైల్‌ను జనగామ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ సబ్‌జైలులో ఉన్న ఖైదీలను జైలు సిబ్బంది ఏమైనా ఇబ్బందులకు గురిచేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెయిల్ నర్స్ రోజు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కోర్టుకు హాజరుపర్చుమన్న రోజు ఖచ్చితంగా జైలు సిబ్బంది హాజరు పరుస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ జోష్నా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలన ఆర్.శ్రీహరి, జెజెబీ మెంబర్ లలిత పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

*చింతలపాలెం ( ప్రభాత వార్త) నవంబర్ 27:*



మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన షేక్ హఫీజ్ హసన్ అలి తన రెండవ కూతురు వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నదని తెలుసుకొని హైద్రాబాద్ కు చెందిన డాక్టర్ నయిమ్ ఖాన్ ( ఎన్ఆర్ఐ) తన మిత్రుడు షేక్ హఫీజ్ అల్లా బకష్ (హజరత్ బాబా) ద్వారా బుధవారం 75,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు..ఈ సందర్భంగా హఫీజ్ అల్లా బకష్ మాట్లాడుతూ డాక్టర్ నయిమ్ ఖాన్ 30 సంవత్సరాలు అమెరికా లో ఉండి ఉద్యోగ విరమణ పొందిన తరువాత రాష్ట్రానికి తిరిగి వచ్చి అనేక సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు..తన కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసినందుకు డాక్టర్ నయిమ్ ఖాన్ ( ఎన్ఆర్ఐ) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఉన్నారు..

## సింహ గర్జన పోస్టర్లు ఆవిష్కరణ

*నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త.*



డిసెంబర్ 1 న హైదరాబాద్ లోని జింఖాన గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహ గర్జన సభ పోస్టర్ ను మండలం లోని రామాపురం గ్రామం లో బుధవారంమాల సంఘ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ ముఖ్య నాయకుడు కామళ్ళ ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ సింహ గర్జన ప్రతి ఒక్కరూ తరలి రావాలని, ఈ సింహగర్జన సభతో మాలల ఐక్యత ను చాటిచెప్పాలని, ఈ సభకు ఉద్యోగులు, కూలీలు, కార్మికులు కర్షకులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఎస్సి ఏబిసిడి వర్గీకరణ ఎస్సి ఉపకులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమే అని అన్నారు. ఇప్పటికైనాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి వర్గీకరణ ఆలోచన విరమించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గుజ్జా అంజి, యలక హుస్సేన్,దావీదు, వెంకటేశ్వర్లు, చిరంజీవి, రమేష్, జయరాజు, సుధాకర్, శ్రీను, రవి, రత్తమ్మ, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి అభిషేకం

*కొండ మల్లె పల్లి ప్రభాత వార్త నవంబర్ 28*



అయ్యప్ప స్వామి ఆశీస్సులు మల్లెపల్లి ప్రజలపై ఉండాలిఊట్కూరి రాణి వేమన్ రెడ్డి దంపతులు... కొండమల్లేపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి రాణి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, అయ్యగారు జయ ప్రకాష్ చేతుల మీదుగా అయ్యప్ప స్వామి అభిషేకం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు కొండమల్లేపల్లి ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేమన్ రెడ్డి కోరుకున్నారు.ఈ అయ్యప్ప అభిషేక కార్యక్రమంలో పసునూరి యుగేందర్ రెడ్డి, లక్ష్మయ్య, అంజయ్య, కృష్ణ పూరే జనార్దన్, గోపి అయ్యప్ప స్వాములు, నాయకులు నీలం శ్రీనివాస్ యాదవ్ భక్తులు, పాల్గొన్నారు.

## సాగర్ లో కన్స్యూమర్ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ సర్వ సభ్య సమావేశము

ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 27



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సంఘమిత్ర స్టోర్స్ ఆవరణలో బుధవారం కన్స్యూమర్ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ సర్వ సభ్య సమావేశము నిర్వహించారు.ఈ సమావేశాన్ని జిల్లా సహకార శాఖ అధికారి పత్య నాయక్, స్పెషల్ ఆఫీసర్ మురళిచారి అధ్వర్యంలో నిర్వహించగా సంఘ సభ్యులు గా హిల్ కాలనీ నుండి, వినోద్,రమేష్ జీ , విక్రం, శంకర్, జనార్ధన్, సంజీవులు, తుమ్మల పల్లి కోటి రెడ్డి అదేవిధంగా పైలాన్ కాలనీ నుండి జంగయ్య, సమతా ప్రసాద్ , రైట్ బ్యాంక్ నుండి బసివి రెడ్డి, ఉద్యోగ సంఘాలనుండి , శ్రీనివాస రెడ్డి లు ఉండగా వారు తమ తమ అభి ప్రాయాలు తెలియజేశారు ,నాగార్జున సాగర్ పట్టణంలో మొత్తం మూడు కాలనీలలో ఒక్కొక్క కాలనీ నుండి 8 మంది సభ్యుల చొప్పున వర్కింగ్ కమిటి ఏర్పాటు చేసికొని, జరగబోవు ఎన్నికలకు సంఘ సభ్యుల ఓటరు జాబిత తయారు చేయుటలో సహకరించు నట్లుగా తీర్మానించడం జరిగింది కోఆపరేటివ్ స్టోర్స్ లో నామినేటెడ్ అభ్యర్థులు కాకుండా ఎన్నికలు నిర్వహించి అందులో గెలుపొందిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వాలని సభ్యులందరు ప్రతిపాదించినారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులు గా విజయ్

### జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు



**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 27** హైదరాబాద్ బీసీ భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులుగా కోడా విజయ్ ను నియమించారు,బుధవారం హైదరాబాద్ బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలంగాణ బీసీ యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్ది శంకు యాదవ్ నేతృత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులు గా విజయ్ నియమించారు,ఈ సందర్భంగా నియామక పత్రాలను జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నాగార్జునసాగర్ కు చెందిన కోడా విజయ్ అందజేశారు,ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీసీ యువజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అని అన్నారు,నియామక నా వెన్నంటే ఉంటూ నాకు సహకరించిన శంకు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు,నేను సేకరించిన జిల్లా బీసీ విద్యార్థి సంఘం బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తానన్నారు,బీసీ విద్యార్థి సంఘం బలో పేతానికి కృషి చేస్తానని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సాయితేజ,రవికుమార్, రఘు,శేషి,శ్రవణ్,నవీన్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరమల్ల పరమేష్ నీ పరామర్శించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి 27నవంబర్ ప్రభాతవార్త**



పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన ఆర్య వైశ్య సంఘం మండల అద్యక్షులు వీరమల్ల పరమేష్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న పరమేష్ నీ బుధవారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి, మాద సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, వంగల లక్ష్మారెడ్డి, రామావత్ దామోదర్,రమావత్ రవి నాయక్, వెంకన్న, తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర, నవంబరు 27 ప్రభాతవార్త:





పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను మండలంలోని లబ్ధిదారులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజరమేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, సీనియర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట నాగిరెడ్డి, దండ రంగారెడ్డి, మేకల శ్రీకాంత్, ఇరుమాది వెంకట్ రెడ్డి, రేపాకుల సాయి కుమార్, జూపల్లి వెంకన్న, జూపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ


కట్టంగూర్, నవంబర్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కట్టంగూర్ లో బుధవారం రాత్రి కేంద్ర ప్రభుత్వ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారత్ కొరకు "బాల్య వివాహ విముక్తి భారత్" (చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా) కార్యక్రమాన్ని ప్రాభించిన సందర్భంగా కట్టంగూరు మండల కేంద్రములో బాలికలకు బాల్య వివాహల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం అంగన్వాడి టీచర్లు ఏర్పాటు చేయటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహాలు లేని దేశం కోసం ప్రారంభించిన బాల్య వివాహ విముక్త భారత్ కార్యక్రమం ద్వారా సంపూర్ణంగా బాల్య వివాహాలు జరగకుండ జిల్లాలలో స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వం సమిష్టిగా కృషి చూద్దామని పిలుపునివ్వడం జరిగింది. భారత దేశంలో 18 సంవత్సరాల నిండాని బాలికలకు పెళ్లి చేయడం ఎంతో నేరమని, ఆడా పిల్లలను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచి బావి తరాలకు మంచి భవిష్యత్తు ఉంది ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు కట్టంగూరు మండల కేంద్రము లో అవగాహన కల్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ చంద్రకళ, మేకల భీక్షమమ్మ, ,కక్కిరేణీ సైదమ్మ, చింతల శోభా రాణి, యర్కల పద్మావతి, అంగన్వాడీ ఆయాలు మోనిక, హసీనా, రేణుక, సామాజిక కార్యకర్త చెరుకు శ్రీనివాస్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మహిళా రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎపిఎం కస్వరాజు సైజులు



**కట్టంగూర్, నవంబర్ 27, ప్రభాతవార్త** ఇందిర మహిళా శక్తి తెలంగాణ సంబరాలలో భాగంగా బుధవారం మండలంలోని మల్లారం, ముత్యాలమ్మ గూడెం, చెరువు అన్నారం గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లారం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సంబరాల కార్యక్రమంలో ఏపిఎం కస్వరాజు సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న 10 లక్షల ప్రమాద బీమా, లోన్ బీమా, సున్నా వడ్డీ రుణాలు, ఇందిర మహిళా శక్తి కార్యక్రమం కింద పాడి గేదెలు, పెరటి కోళ్లు తదితర స్కీమ్ ల గురించి వివరించారు. అనంతరం కొత్తగా సంఘాలలో చేరిన వారిని బొట్టు పెట్టి ఆహ్వానించి వారికి వాళ్ళ యొక్క వ్యక్తిగత, సంఘం పాసుబుక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెంకన్న, కారింగు శంకర్, జె.మల్లీశ్వరి, గ్రామ సంఘం అధ్యక్షులు , వివోఏలు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికల పర్వం

నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



భారతీయ సనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వంలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి బూత్‌లో నూతన కమిటీలను వేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మోగిలయ్య లు అన్నారు. నార్కట్‌పల్లిలో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.ప్రతి గ్రామ పంచాయితీలో కాషాయ జెండా ఎగరేయాలని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతుందని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, రాష్ట్ర మాజి బిజెవైఎం కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి, మండల అధ్యఓఉడు కొరివి శంకర్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు మేడబోయిన శ్రీనివాస్, నడింపల్లి శ్రవణ్, పాల్వాయి భాస్కర్‌రావు, రామలింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, యానాల శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ గోపి , మండల నాయకులు అక్కెనపల్లి సత్తయ్య, బెక్కంటి గణేష్, నోముల నాగరాజు, ఆట చందు, రూపం సతీష్, పానుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్య అందించాలి

పెద్దవూర, నవంబరు 27 ప్రభాతవార్త:



విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్య అందించాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగూడెంకు హాజరై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఎస్ఎస్‌సీ సిలబస్, కాంపిటీషన్ స్టడీ అవర్స్, మధ్యాహ్నం భోజనం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని చిన్నగూడెం, కొత్తలూరు, వెలమ్మగూడెం, తమ్మడపల్లి, కటికర్లగూడెం పాఠశాలలను సందర్శించి ఉపాధ్యా యుల హాజరు పట్టికను, విద్యార్థులు హాజరు పట్టికను పరిశీలించారు. ఎస్ఎస్‌సీలో విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించేలా ఉపాధ్యా యులు కృషి చేయా లన్నారు.

## సొంత డబ్బుతో వీధిలైట్ల ఏర్పాటు

నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



వీధి దీపాలు లేక ప్రజలు ఎన్నో అగచాట్లు పడుతున్నారని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎటువంటి ప్రజయోజనం లేకపోగా రాత్రి వేళ వెలుతురు లేక రాకపోకలకు వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నందున తన సొంత డబ్బుతో వీధి లైట్లను ఏర్పాటు చేయించారు గ్రామ యువ నాయకుడు. వివరాలలోకి వెళ్ళగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని నాలుగవ వార్డులో గత కొన్ని నెలల నుండి వీధి దీపాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ యువ నాయకుడు బోయపల్లి సాయికుమార్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి దగ్గరుండి పలు చోట్ల వీధి లైట్లను ఏర్పాటు చేయించారు.భవిష్యత్తులో ఎలాంటి ఎబ్బందులు తలెత్తినా తన సహకారం పూర్తిగా ఉంటుందని హామీ ఇచ్చారు.కన్న తల్లి ఉన్న ఊరికి ఎల్లవేళలా సేవలందించడం తన అదృష్టం అని అన్నారు.

# చందుపట్లలో ఘనంగా రాణి రుద్రమదేవి వర్ధంతి శిలా శాసనానికి పూజలు చేసిన వివేకానంద యువజన మండలి

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 27

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో తెలంగాణ వీరవనిత రాణి రుద్రమదేవి వర్ధంతిని వివేకానంద యువజన మండలి మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల రాణి రుద్రమదేవి మరణ వివరాలు తెలిపే శిలా శాసనం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం రుద్రమదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. రాణి రుద్రమదేవి మరణానికి సంబంధించిన శిలాశాసనాన్ని గ్రామంలో గుర్తించినప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 27న రుద్రమదేవి వర్ధంతి నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.రుద్రమదేవి నడియాడిన చందుపట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. రుద్రమదేవి చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి సభ్యులు పోతుల వెంకన్న, బెజవాడ లక్ష్మినారాయణ, కోటగిరి రాధాకృష్ణ, పుట్ట రాకేష్, పుట్ట సాయికుమార్, కొల్లు వివేక్, చౌగోని రాజశేఖర్, బుడిగే మహేష్, నాయకులు మల్గిరెడ్డి



రంగారెడ్డి, సిలివేరు ప్రభాకర్, ఇమడపాక వెంకన్న, పుట్ట సత్యనారాయణ, గొనె నర్సింహ్మా రావు, మాచర్ల సుదర్శన్, దోరపెల్లి మధు, దిగ్గొజు వెంకటాచారి,కొత్తపెల్లి సైదులు,జిల్లా రమేష్, తాటికొండ రామ్మూర్తి, చందర్ రావు, ఆలకుంట్ల శంకర్, చింతమళ్ళ శ్రీను, నేలపట్ల శంకర్, పంది కృష్ణ ,సందీప్, సైదులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా వెంకన్న గౌడ్


చిట్యాల, నవంబర్ 27 ప్రభాతవార్త



సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘాల చిట్యాల మండల, చిట్యాల మున్సిపాలిటి కార్యవర్గాలను బుధవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గాల ఎన్నిక కార్యక్రమ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పరిటాల రవిగౌడ్, చిట్యాల పట్టణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్ గౌడ్ అధ్యకతన జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం చిట్యాల మండల గౌరవాధ్యాక్షుడుగా పుల్లెంల కోటయ్య, అధ్యక్షుడుగా పంతగి వెంకన్నగౌడ్, ఉపాధ్యాక్షులుగా గుణగంటి వెంకన్నగౌడ్, వెంగలి నర్సింహ్మాగౌడ్, ప్రధానకార్యదర్శిగా బొడ్డు శంకర్ గౌడ్, కోశాధికారిగా అంతటి గణేష్ గౌడ్ ఎన్నికయ్యారు. చిట్యాల మున్సిపాలిటీ గౌరవాధ్యక్షుడుగా పొన్నం లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షుడుగా ఉయ్యాల మల్లేష్ గౌడ్, ఉపాధ్యాక్షులుగా పోట్లపల్లి శ్రీనువాస్ గౌడ్, బత్తుల స్వామిగౌడ్, నాతి శ్రీకాంత్ గౌడ్, ప్రధానకార్యదర్శిగా కొంపెల్లి సైదులుగౌడ్, కోశాధికారిగా వడ్డెగాని వెంకన్నగౌడ్, సహాయ కార్యదర్శిగా పంతంగి శ్రీనివాస్ గౌడ్, సలహాదారులుగా కళ్ళెం నరేందర్ గౌడ్లతో పాటు మరికొందరు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రధానకార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# 19వ మండల పడి పూజకు అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 27



శ్రీ పార్వతీ సహిత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివ భక్త మండలి ఆహ్వానం మేరకు 19వ మండల పడిపూజ కార్యక్రమానికి అతిథిగా ప్రత్యేక పూజలో పాల్గొని మండల పడిపూజ కార్యక్రమానికి ( 10,016/) ..రూపాయలు అందజేసి మరియు భక్తులని ఉద్దేశించి మాట్లాడిన. దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

# అయ్యప్ప, ఆంజనేయ స్వాములకు భిక్ష

**నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గురు స్వామి మట్టిపల్లి యాదగిరి ఆధ్వర్యంలో దాతల సహకారంతో



మండలంలోని అయ్యప్ప ఆంజనేయ స్వామి మాలాధరులకు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా కార్తీక మాసం చివరి బుధవారం సందర్భంగా 22వ రోజు భిక్ష ఏర్పాటుకు మాజి వార్డు సభ్యులు ప్రజ్ఞాపురం రామకృష్ణ పద్మలు దాతలుగా సహకరించారు.అన్నదాతలకు స్వాములు ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు.ఇటువంటి బృహత్కార్యానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలను అందించాలని గురుస్వామి కోరారు.కార్యక్రమంలో అనంతుల నాగరాజు, వీసం బాలరాజు, మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, మాజి ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, బండారు చంద్రశేఖర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజియు అధ్యాపకురాలికి డాక్టరేట్

నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



ఎంజియు ఇంజనరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకురాలు దాసరి సంధ్యారాణి ఓయూ అధ్యాపకురాలు ఆచార్య శ్యామల పర్యవేక్షణలో "ఫ్రేమ్ వర్క్ ఫర్ డీసీస్ డిటెక్షన్ యూజింగ్ కాన్వల్యూషన్ న్యూరల్ నెట్‌వర్క్ బేస్డ్ క్లాసిఫికేసన్ ఇన్ టోమాటో లీవ్స్" అనే అంశం పై పరిశోధించి తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా పంటల్లో వ్యాధుల గుర్తింపు తద్వారా నష్ట నివారణతో పాటు ఆరోగ్యకరమైన పంటల సాగుకు ఉపయుక్తంగా ఉంటుందని తన పరిశోధన విశేషాలను తెలిపారు సంధ్యారాణి.పంటల్లో సహజంగా వ్యాపించే ఎర్లీ బ్లయిట్, లేట్ బై బ్లయిట్, సెప్టోరియా లీఫ్ బ్లాక్ వంటి వ్యాధులను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు.2012 నుండి ఎంజియు కంప్యూటర్ సైన్స్ విభాగంలో సహాయ ఆచార్యులుగా సేవలందిస్తున్న సంధ్యారాణి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా, ప్రిన్సిపల్‌గా, హాస్టల్ వార్డెన్‌గా, విభాగాధిపతిగా, ప్రస్తుతం ఎగ్జాం బ్రాంచ్ అడిషనల్ కంట్రోలర్‌గా సేవలందిస్తున్నారు.ఈ సందర్భంగా ఎంజియు ఉపకులపతి ఆచార్య అల్లాఫ్ హుస్సేన్ అభినందనలు తెలుపుతూ సమాజ హితమైన మరిన్ని పరిశోధనలు అవసరమన్నారు.తమ సహాధ్యాపకులు డాక్టరేట్ పట్టా అందుకోవడం పట్ల అభినందనలు తెలిపారు కళాశాల అధ్యాపకులు, అధికారులు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త**



మండలంలోని శాపల్లి గ్రామానికి చెందిన పిల్లి శాంతమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మరణం పట్ల సంతాపం తెలుపుతూ గ్రామ మాదిగ యువజన సంఘం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆర్థిక సహాయాన్ని అందజేసిన వారిలో సంఘం అధ్యక్షుడు భాషపాక నవీన్, కమిటి సభ్యులు భాషపాక అఖిల్, మాగి నరేష్, మాగి మహేశ్, మాగి శివాజి, వార్డు సభ్యులు బకరం యాదగిరి, మాజి సర్పంచ్ తనయుడు పిల్లి జాని తదితరులు పాల్గొన్నారు.




# దాశరథి కృష్ణమాచార్య పద్య పంక్తులను పొందుపరచాలి

చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త



హైద్రాబాద్ లో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహా శిలాఫలకంపై కవి దాశరథి కృష్ణమాచార్యుల రచించిన ఖిపద్యా కవితా పంక్తులనుఖి పొందుపర్చాలని కోరుతూ తెలంగాణ తెలుగు పరిశోధక మండలి చైర్మన్, ధాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ డాక్టర్ నర్రా ప్రవీణ్ రెడ్డి బుధవారం తెలంగాణ సాహిత్య ఆకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలచారికి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో దాశరథి కృష్ణమాచార్యులు రచించిన పద్యాలలోని ఖినా తెలంగాణ కోటి రత్నాల వీణఖి ఖినా తెలంగాణతల్లి కంజాతవల్లిఖి అనే పద్య కవితా పంక్తులను శిలాఫలకంపై పొందుపర్చాలని ఆయన సూచించారు. వినతి పత్రాన్ని అందజేసిన కార్యక్రమంలో దాశరథి ఇందిరా, వంగిపరపు గౌరీశంకర్, దాశరథి శత జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు ఆనంతోజు మోహనకృష్ణ. డా.యెడవల్లి సైదులు, పల్లె సతీష్ పాల్గొన్నారు.

# హాకీ క్రీడా పోటిలలో రాష్ట్ర స్థాయికి ఎంపికపై అభినందన

చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త



క్రీడాలలో కూడా విద్యార్థులు రాణీంచాలని ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు. పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 14హాకీ పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా వారిని బుధవారం సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలలో రాణీంచాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాపురం రాము, చంద్రశేఖర్, అజిముద్దీన్, భాను, సత్యనారాయణ, ప్రకాష్, పరమేష్, బిక్షం తదితరులు ఉన్నారు.

# ఐడిబిఐ బ్యాంకులో జీరో అకౌంట్ ఖాతాలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త** ఐడిబిఐ నార్కట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 7 గంటల నుండి జీరో అకౌంట్ ఖాతాలను ఉచితంగానే అందించనున్న నేపధ్యంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గ్రామ ప్రజలను కోరారు.

# అర్ధరాత్రి తాగి ఆవారాగా తిరుగుతే చర్యలు తప్పవు

అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నల్గొండ పట్టణంలో రాత్రి ఆపరేషన్ చబుత్రలో పట్టుబడ్డ 84 మందికి కౌన్సిలింగ్.




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 27** అర్ధరాత్రి తాగి రోడ్లమీద అవారాగా తిరిగితే చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ హెచ్చరించారు. మంగళవారం అర్ధరాత్రి నల్గొండ పట్టణం లో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్, టూ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు సిఐలు 12 మంది ఎస్సైలు, 80 మంది కానిస్టేబుల్ మొత్తం 10 చెకింగ్ బృందాలుగా 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేసి, రోడ్లపై తాగి అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ



అనుమానాస్పదంగా ఉన్న 84 మందిని అదుపులోకి తీసుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో వారి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇకనుండి అర్ధరాత్రి అరుగుల మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న మరియు అనుమానాస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని ఇకనుండి రెగ్యులర్గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. నల్లగొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీనికి పట్టణవాసులు సహకరించాలని అన్నారు.అనంతరం తాగి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్బి డీఎస్పీ రమేష్,డీఎస్పీ శివ రాం రెడ్డి,సిఐలు రాజశేఖర్ రెడ్డి, డానియల్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డాటాను త్వరితగతిన పూర్తి చేయాలి

నల్లగొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ శాఖ) జె.శ్రీనివాస్



**కట్టంగూర్, నవంబర్ 27, ప్రభాతవార్త** న్యూమరేటర్ల ద్వారా సేకరించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాలను ఎటువంటి తప్పులు దొర్లకుండా ఈ నెలాఖరు వరకు ఆన్ లైన్లో నమోదు చేయాలని నల్లగొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ జె.శ్రీనివాస్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయము మరియు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని స్త్రీ శక్తి భవనంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు.ఎన్యూ మరేటర్లు, సూపర్ వైజర్ పర్యవేక్షణలో ఈ



నెలాఖరులోగా ఎటువంటి తప్పులు జరగకుండా డేటాను ఆన్లైన్లో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సలహాలు, సూచనలు చేశారు. సర్వే వివరాలను నమోదు చేసేందుకు స్త్రీ శక్తి భవ నంలో అవసరమైన కంప్యూటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేటర్లు అందరూ విధిగా సమయానికి హాజరై మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్వే వివరాలను ఇక్కడే కంప్యూటర్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, యంపిడిఓ పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, డిప్యూటీ తహశీల్దార్ జె. సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ

ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

కనీసం వాంఖిడి ఘటనతోనైనా చర్యలు తీసుకోని ప్రభుత్వం

ఘటనపై సమగ్ర విచారణ జరిపించి కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

**దేవరకొండ , ప్రభాతవార్త, నవంబర్ 27:** రాష్ట్రంలో విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ కళాశాలలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి కళాశాలల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆకారపు నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. వాంఖిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారయణ పేట మాగనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి. కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా, 920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రి పాలైనారని తెలిపారు. ఈరోజు మరోసారి ఫుడ్ పాయిజన్ తో 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వారికిమెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ పై రివ్యూ నిర్వహించి ఇలాంటి తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు. పెరిగిన ధరలను అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఈద్ది రాములు, చరణ్, రాజేష్ సన్నీ, అంజి, విక్రమ్. వంశీ ,నందిని, శిరీష, శైలజ,గాయత్రి, మంజుల విద్యార్థులు పాల్గొన్నారు



## నల్లగొండ




## నల్గొండ జిల్లాలో లక్ష 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

సన్న ధాన్యం అమ్మిన రైతులకు కోటి 51లక్షల రూపాయల బోనస్ చెల్లింపు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మే 27** ఈ వానాకాలం ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 936 మంది రైతుల నుండి 386 కోట్ల 24 లక్షల రూపాయల విలువ చేసే లక్ష 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం సేకరణలో భాగంగా జిల్లాలో 346 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులలో భాగంగా 22,515 మంది రైతులకు 318.54 కోట్ల రూపాయల చెల్లింపులు చేసినట్లు ఆమె వెల్లడించారు. సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు1547 మంది రైతుల ద్వారా 8001 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందుకుగాను 512 మంది రైతులకు 7 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, తక్కిన మొత్తం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆమె వెల్లడించారు.సన్నదాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ చెల్లింపులో భాగంగా కోటి 51 లక్షల రూపాయలను రైతులకు బోనస్ గా ఇచ్చామని ఆమె తెలిపారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలి

*కట్టంగూర్, నవంబర్ 27, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని, దైవభక్తితో ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని శ్రీ సాయి మణికంఠ దేవాలయ పూజారి కొట్టూరు సత్యనారాయణశర్మ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం శ్రీ సాయి మణికంఠ ఆలయంలో అయ్యప్ప భక్తులకు మండల కేంద్ర వాసులు మిట్టపల్లి బాల నర్సయ్య గారి జ్ఞాపకార్థం వారి భార్య మిట్టపల్లి సంపతమ్మ, కుమారులు మిట్టపల్లి రామ్ నాథ్, మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి శివశంకర్ లు అయ్యప్ప స్వామి భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారి కొటూరు సత్యనారాయణ శర్మతో పాటు ఆలయ గురుస్వాములు వంగూరి లక్ష్మయ్య, గాదగోని వెంకన్న గౌడ్ లు కలిసి వారికి మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, అయ్యప్ప గురు స్వాములు కొంపెల్లి నరసింహ గౌడ్, మండల వెంకన్న, కానుగు లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## నర్సరీ పరిశీలన

**నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త** మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో నర్సరీని బుధవారము ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అధికారులు పరిశీలించారు. బ్యాగుల్లో మట్టి నింపే కార్యక్రమం ప్రారంభించారు. ఆ తర్వాత విత్తనాలను బ్యాగుల్లో నింపి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోనున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నర్సరీలో మొక్కల పెంపకం ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలో మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. వివిధ రకాల మొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఇందుకుగాను ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

బీబీనగర్ నవంబర్ 27, (ప్రభాతవార్త): చౌటుప్పల్ లో డిసెంబర్ 15, 16, 17, తేదీల్లో జరుగు సిపిఎం జిల్లా 3వ మహాసభల ప్రజలంతా సహకరించి విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మ కోరారు. బుధవారం రోజున పార్టీ సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ లో జరిగే జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న వేలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభల్లో గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో చేసిన ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చిన్న నీటి కాలువలు, బస్వాపురం రిజర్వాయర్ పనులు పూర్తి చేయడం కోసం తగినన్ని నిధులు కేటాయించాలని సిపిఎం చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. ఎయిమ్స్ హాస్పిటల్ త్వరిత గతిన అన్ని రకాల వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని అన్నారు. మూసి విషపు నీరు నుండి ఈ ప్రాంత రైతులను, ప్రజలను విముక్తి చేయాలన్నారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సిపిఎం చేపట్టిన ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలంతా ఆదరించాలని కోరారు. ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. అన్ని రకాల పెన్షన్స్ ను రెట్టింపు చేసి అమలు చేయాలన్నారు. రైతు భరోసా కింద రెండు సీజన్లకు సంబంధించి 15వేల రూపాయలను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి, సయ్యద్ ఉమర్, మంద కిరణ్, మేకల బాబు తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణి

భువనగిరి రూరల్ నవంబర్ 27 (ప్రభాతవార్త): భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 8,9,10,వ, తరగతి చదువుకునే విద్యార్థినులకు బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు హనీఫ్ మెమన్, మైనారిటీ సోషల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి రోటరీ క్లబ్ ద్వారా ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే ఈ సంవత్సరం కూడా పేద విద్యార్థులు దూర ప్రాంతాల నుండి పాఠశాల కు కాలి నడకన వస్తున్న క్రమం లో తమ వంతు సహాయంగా పంపిణీ చేసినట్లు తెలిపారు పాఠశాల,ప్రధాన, ఉపాధ్యాయులు రవి కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థినులకు వేల రూ, విలువ చేసే సైకిళ్ల అందజేయడం నిజంగా సంతోషకరమైన విషయమని, రోటరీ క్లబ్ చేసే సేవ కార్యక్రమాలు పేద ప్రజలకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతున్నాయని, ఇటువంటి సేవ కార్యక్రమాలు ముందుముందు ఇంకా చేయాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డా,ఎంపల్లి బుచ్చిరెడ్డి కోశాధికారి గుమ్ముల మల్లేష్, క్లబ్ డైరెక్టర్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మాయ దశరథ మున్సిపల్ వైస్ చైర్మన్

భువనగిరి రూరల్ నవంబర్ 27 (ప్రభాతవార్త): భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం భువనగిరి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా 6 గ్యారంటీలు ఏ వర్గానికి పొందడం లేదని, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తున్నారని ప్రజలు గమనించాలని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్దకు తీసుకుపోవడానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 1 నుండి 3 వరకు అసెంబ్లీ పరిధి లోని మండల కేంద్రాలలో బైక్ ర్యాలీలు, 4న నిర్వహించే సభలను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా యాత్ర సహ ప్రముక్ ఏల చంద్రశేఖర్ , అసెంబ్లీ యాత్ర సహ ప్రముక్ సురకంటి జంగారెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు నార్ల నర్సింగ్ రావు, జిల్లా నాయకులు పట్నం శ్రీను , శ్యామ్ సుందర్ రెడ్డి,వైజయంతియాదిరెడ్డి , భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, బీజేపీ మండల అధ్యక్షులు చిరిక సురేష్ రెడ్డి ,వలిగొండ మండల అధ్యక్షుడు సుదర్శన,పోచంపల్లి పట్టణ అధ్యక్షులు సాయేష్, పోచంపల్లి మండల అధ్యక్షులు రాజు యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు డివిఎన్ గౌడ్, పట్నం కపిల్ , రాళ్లబండి కృష్ణమాచారి, ఉడుత భాస్కర్ ,మంగు నర్సింహా రావు, నరేష్ యాదవ్, నాగు వినోద్, నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి.

మోత్కూర్ నవంబర్ 27 (ప్రభాతవార్త ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి లక్ష్మీ నరసింహా రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి జిల్లా స్థాయి ప్రతిభా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మక వికాసాన్ని పెంపొందించేలా విద్యానందించాలని అన్నారు. కార్యక్రమంలో ముందుగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పరీక్ష పేపర్లను అందించారు. అనంతరం ప్రతి ఒక్కరం వచ్చిన పాఠశాల విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి టీఎస్ యుటీఎఫ్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్య శర్మ సైన్స్ ఉపాధ్యాయులు వెంకటాచారి ఆనంద్ కుమార్ నరసింహులు సరోజ మధుకర్ చాంద్ పాషా మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి




## మాలల సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలి

బీబీనగర్ నవంబర్ 27, (ప్రభాతవార్త): సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన మహాసభను విజయవంతం చేయాలని మాలల సంక్షేమ సంఘం




మండల అధ్యక్షులు బెజ్జం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం మహాసభ గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలకు ఉద్యోగ ఉపాధి రాజకీయ రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకే ఈ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి పెద్ద ఎత్తున మాలల యువత సింహ గర్జన మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు బద్దం బిక్షపతి కార్యదర్శి కట్ట రాజేందర్ ప్రసాద్ జై భీమ్ ప్రజాసేవ జిల్లా అధ్యక్షులు బీరం సతీష్ కుమార్, పట్టణ అధ్యక్షులు కట్ట ప్రభాకర్, నాయకులు సనాది ప్రవీణ్, బీరం శేఖర్, రాందాస్, కట్ట వినోద్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

## దివిస్ లాబరేటరీస్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు

వలిగొండ నవంబర్ 27 (ప్రభాతవార్త : . దివిస్ లేబరేటరీస్ యాజమాన్యం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి,



విద్యార్థులు చదువులకు చేయూతని అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి భాస్కర్ అన్నారు. బుధవారం దివిస్ లేబరేటరీ సౌజన్యంతో మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు 24 లక్షల 87 వేల రూపాయలతో సైన్స్ ల్యాబ్ పరికరాలను 14 జిల్లా పరిషత్ పాఠశాలలకు, మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను అందిస్తున్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పరికరాలను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించి మాట్లాడుతూ విద్యార్థులు దివిస్ వారు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు ఎస్. సాయి కృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రెండు లారీలు డి డ్రైవర్ కు గాయాలు

వలిగొండ నవంబర్ 27 (ప్రభాతవార్త : భువనగిరి నుండి చిట్యాల వైపు వెళుతున్న రెండు లారీలు వెనుక నుండి ఒకటికి ఒకటి ఢీకొనగా డ్రైవర్ కు గాయాలైన సంఘటన బుధవారం వలిగొండ పట్టణ శివారులోని ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాల మూలమలు స్పీడ్ బ్రేకర్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ముందు వెళ్తున్న ట్యాంకర్ ను వెనుక నుండి ఆలుగడ్డ లోడ్ తో వస్తున్న లారీ ఢీ కొట్టి రోడ్డు ప్రక్కన పల్టీ కొట్టడంతో డ్రైవర్ వీరప్పన్ కు తీవ్ర గాయాలు కాగా స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడల్లో రాణించిన నల్లగొండ జట్టు

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త

ఈనెల 26 నుండి 28 వరకు మెదక్‌లో జరుగుతున్న 68వ రాష్ట్రస్థాయి అండర్-14 బ్యాడ్మింటన్ క్రీడల్లో నల్లగొండ జిల్లా జట్టు బ్రాంజ్ మెడల్‌సాధించినట్లు నల్లగొండ జిల్లా స్కూల్‌గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి విమల బుధవారం తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12 ఉమ్మడి జిల్లాలనుండి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనగా నల్లగొండ జట్టు బ్రాంజ్‌మెడల్ సాధించినట్లు తెలిపారు. జట్టులో మిర్యాలగూడకు చెందిన అక్షిత్‌రె డ్డి(సేజ్‌గీతాంజలిస్కూల్), కార్తికేయ, బి.తనీష్(శ్రీచైతన్యస్కూల్) డి.కార్తికేయ (సంస్కృతిస్కూల్), శమంత్(నారాయణస్కూల్)లు పాల్గొనట్లుతెలిపారు. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను డిప్యూటి ఎస్‌ఓ విష్ణు వర్ధన్‌గౌడ్, నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్



టి.ప్రశాంత్, పి.నవీన్, జిల్లా కోచ్ రామకృష్ణలు అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

రైతులు మధ్య దళారీలను ఆశ్రయించకుండా, ప్రభుత్వ నిబంధనలు పాటించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. మండలంలోని మాటూరు లో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ పీ ఎం అశోక్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిపిటి, సన్నరకం ధాన్యాలనురైతులు కల్లాల వద్దనే ఆరబెట్టుకుని 17 తేమతో తాలు, మట్టి పె ల్లలు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి క్వింటాకు రూ 2,320 / తో పాటు 500 రూపాయల బోనస్ ను పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, రైతులు నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ హేమ



నాయక్, సంఘ బంధం అధ్యక్షురాలు శ్రీదేవి,మాజీ ఎంపీటీసీలు రవినాయక్, మం గ్తా నాయక్, మాజీ సర్పంచ్ నర్సిం హ గౌడ్, నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, వెంకట్రాం నాయక్, పాండు నాయక్, సైదా నాయక్, కొనుగోలు కమిటీ సభ్యులు బోడి, సంధ్యా, కమి లి తదితరులున్నారు.

# తమ భూమి ఇప్పించాలంటూ అధికారుల ఎదుట బాధితుల ఆందోళన

మిర్యాలగూడ, నవంబర్ 27, ప్రభాతవార్త

రెవిన్యూ అధికారులు ఏకమై తమ భూమిని మరో రెవిన్యూ అధికారి భార్య పేరిట రిజిస్టర్ చేశారంటూ మిర్యాలగూడ మండలం లోని తుంగపాడు గ్రామానికి చెందిన బాధితులు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు సారెడ్డి నాగలక్ష్మి సా రెడ్డి గోవిందరెడ్డి లు మాట్లాడుతూ తమ బావ అయిన సారెడ్డి కృష్ణారెడ్డి పేరిట తుంగపహాడ్ శివారులోని సర్వేనెంబర్ 16/2, 16/5 సర్వే నెంబర్ లో ఉన్న 1ఎకరం 20 గుంటల భూమిని రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న సతీష్ భార్య అయిన అనూష పేరిట రిజిస్టర్ చేశారని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. అవివాహితుడైన కృష్ణారెడ్డి 1993లో చనిపోగా మోతీలాల్ అనే వ్యక్తి 73 లో తనకి భూమి అమ్మినట్టు సాదా బైన అమ్మాయి పేపర్లు చూయించి 1995లో రెవెన్యూ రికార్డులు నమోదు చేయించుకుని పట్టాదారు పాస్ పుస్తకం పొందాడని అదే భూమిని అనూషకు విక్రయించాడని తెలిపారు. ఆస్తుల పంపకాలలో కృష్ణారెడ్డికి 1989లో ఆ భూమి రిజిస్టర్ కాగా 73 సాదా బైనా అమ్మ పేపర్లు చూసి రెవిన్యూ అధికారులు రికార్డులు ఎలా ఎక్కిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై



ఇప్పటికే అనేకసార్లు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా, తమను భూమికి సంబంధించిన కాగితాలు తెమ్మని, ఫ్యామిలీ సర్టిఫికెట్ డెత్ సర్టిఫికెట్ తేవాలని అప్పటివరకు ల్యాండ్ ను హోల్డ్ లో పెడతామని చెప్పిన రెవెన్యూ అధికారులు ఆ కాయితాలన్నీ తమ తీసుకుపోయేసరికి ఇప్పుడు అనూష పేరిట కోర్టు ద్వారా వారికి ఆర్డర్ వచ్చింది రిజిస్ట్రేషన్ అయిపోయిందని చెబుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ కాగితాలతో తమ భూమిని అక్రమంగా గుంజుకున్నారంటూ ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై తహసిల్దార్ హరిబాబు వివరణ కోరగా ఈ భూమి పంచాయతీ వివాదం లోకాయుక్త కోర్టు వరకు వెళ్లిందని, కబ్జాలో ఉన్న అనూష కు భూమి రిజిస్టర్ చేయవలసిందిగా డైరెక్షన్ ఇవ్వటంతో, ఈ విషయాలు జిల్లా కలెక్టర్కు సమర్పించి, వారి ఆదేశాలతో రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు.

# మధ్యాహ్న భోజనం నిర్వాహణ పట్ల ప్రత్యేక అధికారి అసంతృప్తి.

రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త

రాజాపేట మండలం దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న



భోజన పథకాన్ని పరిశీలించిన సందర్భంగా ఎ ˘కద్బందీగా అమలు చేయాలనీ కోరారు. భోజనం ఎలా ఉందని విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించా లన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పప్పు, కూరగాయలు, ఆకుకూరలు వండాలన్నారు. సొరకాయ పప్పు కూర పలుచగా ఉన్నందున ఏజెన్సీ సభ్యులను మెనూ ప్రకారం భోజనం అందించవలసినదిగా మండల స్పెషల్ ఆఫీసర్ జులుకల శ్యాంసుందర్ ఆదేశించినారు. ప్రత్యేక అధికారి వెంట వెంట మండల విద్యాధికారి చందా రమేష్ ఉన్నారు. మాధవి వెంకటేష్ హాజరవుతున్నారని తెలిపారు

# గర్భాలయ ముఖమండపానికి ఇత్తడి తొడుగును బహుకరించిన భక్తులు

హుజూర్ నగర్ రూరల్ , నవంబరు 27, ప్రభాతవార్త:

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ని గర్భాలయ ముఖమండపానికి గ్రామానికి చెందిన భక్తులు రు 85 వేల విలువైన ఇత్తడి తొడుగు ను బహూకరించారు . బుధవారం భక్తులు అందించిన ఇత్తడి తొడుగు కి ప్రత్యేక పూజల అనంతరం ముఖమండపానికి ఇత్తడి తొడుగును అమర్చారు. దాతలైన యరగాని గురువయ్య, లక్ష్మీ, యరగాని నరేష్, వెంకటరమణ , యరగాని ఉపేందర్ లకు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు, ఈవోఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.







# అయ్యప్ప స్వాములకు అన్నదానం

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారులోని దుర్గానగర్‌లో విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలోబుధవారం పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణ కార్పెంటర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అశోక్‌చారి దంపతులు అయ్యప్పస్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు చంద్రశేఖర్, చేర్యాల వెంకటాచారి, గోవర్ధనాచారి, సొల్లేటి నర్సి ంహ్మాచారి,వెంకటాచారి, శ్రీనివాసాచారి, వాసు, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందచేసిన : ఎచ్ ఎమ్ నాగిరెడ్డి

మాడుగులపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త :



మండలంలోని కన్నెకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ని విద్యార్థుల కు, మంచినీటి సౌకర్యం లేక, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు అధికారులకు విన్నవించిన, ఎలాంటి ఉపయోగం లేకపోవడం తో,మంగళవారం నాడు సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి కి, కన్నెకల్ గ్రామంలో అంగన్వాడీ పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న సందర్భంగా వినతిపత్రం అందచేసి, సమస్య ను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమం లో, పాఠశాల ఉపాధ్యాయులు, నిడమానూర్ (పి ఏ సి ఎస్) చైర్మన్ చింత రెడ్డి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాగర్ ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా విస్తృత సమావేశం లో పాల్గొన్న మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య

మాడుగులపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

: నల్లగొండ జిల్లా కేంద్రం లో, బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్తాయి సమావేశం, ఏర్పాటు చేయగా, మాడ ుగులపల్లి మండల కేంద్రం నుండి, మాడుగులపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, పార్టీ సమావేశం లోపాల్గొన్నా రు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ



భవిష్యత్తు లో, స్థానిక ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ ఎలా ముందుకు వెళ్ళాలి, ప్రజా సమస్య లపై ఉద్యమిస్తూ, పాలక పక్షం తప్పులను ఎత్తి చూపుతూ, ప్రజల్లో మమేకం వంటి అంశాలు ప్రస్తవించినట్లుతెలిపారు. కార్యక్రమం లోమాడుగులపల్లి మండల (బి ఆర్ ఎస్) నాయకులు, పోకల రాజు,మారుతి వెంకట్ రెడ్డి, జెర్రి పోతుల రాములు గౌడ్, కర్ర ఇంద్రా రెడ్డి , గోవింద్ రెడ్డి, మిర్యాల మధుసూదన్, షేక్ మోలాలి మొదలగువారు పాల్గొన్నారు.

# 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తుంగతుర్తి,నవంబర్ 27. ప్రభాతవార్త

ఈనెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష దివాస్ కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన ప్రాణ త్యాగం చాలా గొప్పదని అన్నారు. ఆనాటి సమైక్య పాలకుల ద్వందనీతికి తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోవడం వెనక బాటు కుగురై న పరిస్థితులను చూసి న కెసిఆర్ గారు 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని నినదించిన రో జె తెలంగాణ దీక్ష దివస్ కార్యక్రమని అన్నారు కెసిఆర్ గారి త్యాగం వల్లనే తెలంగాణ వచ్చిందని వారు చేసిన కృషి వల్లనే భవిష్యత్తు యువతరానికు తెలియజేసే విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్ష దివస్ కార్యక్రమం అని



అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ మండల నాయకులుగుండ గాని దుర్గయ్య.గుడిపాటి వీరయ్య. మల్యాల రాములు. మాజీ సర్పంచులు లకావత్ యాకు నాయక్.గుగులోతు వీరోజి. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. గోపగాని వెంకన్న. గాజుల సోమయ్య. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన మండల యువజన నాయకులు

.నూతనకల్.. నవంబర్ 27 ప్రభాతవార్త.



.తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డిని మండల యువజన కాంగ్రెస్ నా య కులు బుధవారం మరా ్యదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శా లువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు బంటు క్రాంతి,నెల్లుట్ల మహేష్,కొరివి గంగయ ్య,బొల్క సైజులు,శ్రీధర్ నాయక్,రమేష్ నాయక్, మూడుమోహన్,బొల్లెద్దు నాగయ్య,కొంగల నరేష్ యాదవ్, జలగం గౌతమ్ గౌడ్,ఉప్పుల లింగరాజు,ములకలపల్లి గణేష్, ఏర్పుకొండ సురేష్,బొల్క గంగాధర్,మంద సైదులు,బొల్క నవీన్,వీరబోయిన గంగాధర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

.నూతనకల్.. నవంబర్ 27 ప్రభాతవార్త.

.అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కరుణ శ్రీ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాల ధారణ స్వాములకు గిరిధర్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.మండల కాలం దీక్ష చేస్తున్న స్వాములకు అన్నదాన కార్యక్రమ నిర్వహించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి స్వాములచే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు కాముని సత్యనారాయణ, చూడి మధుసూదన్ రెడ్డి,తీగల శ్రీనివాసరెడ్డి, పగిళ్ల వెంకట్ రెడ్డి నాగం సుధాకర్ రెడ్డి కళ్లెం శంభా రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, ,బొద్దుపల్లి అంజయ్య కొల్లు




మహేందర్ రెడ్డి,కాముని కిరణ్, , లింగాల రామచంద్రయ్య లింగాల వెంకన్న,గుణగంటి మల్లయ్య, గడ్డం మహేష్ కన్నె స్వాములు మారగాని రమేష్ గౌడ్,బొద్దుపల్లి ఉదయ్, శివారెడ్డి మహేష్, తదితర స్వాములు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్ర సాధనే స్ఫూర్తితో తిరుమలగిరి కి బస్ డిపో సాధించుకుంటాం

తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త.

తిరుమలగిరి మరియు పరిసర ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేపట్టాల్సిందే అని తిరుమలగిరి మండల కేంద్రంలో ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ నిరాహార దీక్షను తెలంగాణ ఉద్యమంలాగా మరో బస్ డిపో నిర్మాణ ఉద్యమించే సమయం దగ్గరలోనే ఉందని కందుకూరి ప్రవీణ్. అన్నారు. బుధవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రవీణ్ తో పాటు అ ఖిలపక్ష నాయకులు ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారు తిరుమలగిరిలో బస్ డిపో కల కలగానే మిగిలిపోతుంది యేండ్ల కొద్ది వేచి చూడాల్సి వస్తుంది ఇప్పటికైనా కల నెరవేరుతుంద అంటే నెరవేరడం లేకపాయే కానీ మా కలను నెరవేరే అంతవరకు పోరాడుతూనే ఉంటాం వారన్నారు. కొందరు కుట్ర చేసి తిరుమలగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామాలను అభివృద్ధి జరగకుండా అడ్డుకునేందుకు బస్ డిపో నిర్మాణం చేయకుండా చేస్తున్నారు అని వారు ఆరోపించారు ఎన్నటికైనా బస్ డిపో నిర్మాణం జరిగేంతవరకు ఉద్యమిస్తూనే ఉంటాం వారు తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన బస్ డిపో నిర్మాణం చేపట్టే అంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని వారన్నారు. నిర్మాణం అనే గమ్యాన్ని చేరుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు జాతీయ రహదారులు ఉన్న పట్టణాన్ని వదిలేసి వేరే గ్రామానికి బస్ డిపో ఇవ్వడం సరికాదు అంటే మా పట్టణాన్ని అభివృద్ధి జరగకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు వారు తెలిపారు. ఇది ఏమైనా తిరుమలగిరి మండల కేంద్రంలో డిపో నిర్మాణం అయ్యేవరకు అఖిలపక్షంలో ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు రాస్తారోకులతో పాటు నిరాహార దీక్షలు కూడా చేస్తామని వారన్నారు తిరుమలగిరిలో బస్సు డిపో



నిర్మాణం చేయడం వల్ల ఆర్టీసీకి ఎంతో లాభదాయకంగా ఉంటుందని అదే కాకుండా దినదిన అభివృద్ధి చెందుతున్న ఈ తిరుమలగిరికి సాయ సహకారాలు అందించి తిరుమలగిరిలోనే డిపో నిర్మాణం అయ్యేలా రాజకీయ నాయకులు అధికారులు చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న విచ్చేసి బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్ప దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపారు ఒకరోజు నిరాహార దీక్షలో పాల్గొన్న కందుకూరి ప్రవీణ్ కు మరియు అఖిలపక్ష నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి సోమయ్య, కొత్తగట్టు మల్ల య్య, కడెం లింగయ్య, ఎవరెస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాట్కూరి ఉపేందర్ చిర్రబోయిన హనుమంతు, మేడబోయిన యాదగిరి, కందుకూరి రమేష్, గిలకత్తుల రమేష్, కొండ సోమయ్య, పాషా, గఫ్ఫార్, వేల్పుల లింగయ్య, చిలకల రమేష్, దాసరి ప్రకాష్, సంఘపాక రవి, బుషిపాక ఉదయ్ , పోతరాజు మల్లేష్, పోతరాజు కృష్ణ, పి.డి.యస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, ఉపేందర్, రాజు, సాయి, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద దాత కేదారి నర్సమ్మ దంపతులకు సత్కారం

రాజపేట, నవంబర్ 27 ప్రభాతవార్త



కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా సకల దేవత నిలయమైన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజల సందర్భంగా రాజపేట స్వాతి చికెన్ సెంటర్ కేదారి నరసమ్మ దంపతులు భక్తులకు పూజలో పాల్గొన్న దంపతులకు అన్న దాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేదారి నర్సమ్మ దంపతులకు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామివారి దుశాలువతో, పూలమాలతో సత్కరించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు కేదారి దంపతులను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పుల్యాల శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, మా శెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, గంగిశెట్టి శివశంకర్, పెంట సత్యనారాయణ, భరత్, బిజ్జాల నర్సింలు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. నమిల కేదారి నరసమ్మ దంపతులు నరేష్, నిఖిత దంపతులు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సత్యదేవుని పల్లకి సేవ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులు ఆలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు చెప్పారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం, రాజేశ్వర్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బల్ల దామోదర్, నంగునూరు రాజేశ్వర్, మాజీ ఎంపీపీ ఊట్కూరు మాధవి రాములు గౌడ్, పబ్బోజు రాధమ్మ, పెద్ది సంతోష్ మార్త జగదీశ్వర్, బుదమ సత్యనారాయణ చెట్లపల్లి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలి

తుర్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



ఆలేరు నియోజకవర్గంలో అహర్ని శలు అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సామాజిక పరంగా కుర్మా యాదవ్ లు రాష్ట్ర ప్రభుత్వ మంత్రి పదవిలో లేరని, ముఖ్యమంత్రి యాదవుల కోటాలో బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై సమస్యలపై పోరాడిన నాయకుడు, అనునిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకుడు ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు

# నేడువిద్యుత్ సరఫరా లో అంతరాయం

నేరేడుచర్ల నవంబర్ 27

_నేరేడుచర్ల పట్టణంతోపాటు పలు ప్రాంతాలలో ఈనెల 28 న గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్ కో ఏ ఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 132 కె.వి దిర్శించర్ల సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 33/11 కె.వి. దిర్శించర్ల సబ్ స్టేషన్ పరిధిలోగల నేరేడుచర్ల, పాలకీడు మండలంలోని అన్ని గ్రామాలకు, గరిడేపల్లి మండలం 33/11కెవి గానుగ బండ సబ్ స్టేషన్ మరియు 33/11కెవి కల్మలచెరువు సబ్ స్టేషన్ పరిధిలో ని గ్రామాలలో విద్యుత్ సప్లై లో అంతరాయం ఏర్పడుతున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# జెసి ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ మధ్యాహ్న భోజన నిర్వహణ

రాజాపేట, నవంబర్ 27 (ప్రభాతవార్త)

యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మిక తనిఖీలో బసంతపురం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నీళ్ల చారు కారం కూరలతో ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. రాజాపేట మండలాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయాన్ని, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బసంతాపురం పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డుల పరిస్థితిని పరిశీలించారు. కార్యాలయంలోని అన్ని గదులను ఆయన సందర్శించి అనంతరం గంటపాటు కార్యాలయాల అధికారులు ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. తగు సూచనలు ఇచ్చారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి సలహాలు ఇచ్చారు. వివరాలను తహసీల్దార్ దామోదర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రేణికుంట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆ సమయంలో వ్యవసాయ అధికారిని పద్మజ అందుబాటులో లేకపోవడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు 1,30,000 ధాన్యం బస్తాలు రైతుల నుండి కొనుగోలు చేసినట్లు జెసికి చెప్పారు. ఆ తర్వాత



బసంతాపురం ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నీళ్ల చారు, కూరలో ఎక్కువ కారం ఉండడాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకొని వంటలు మంచిగా ఉండాలని జెసి సూచించారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఇతర వివరాలను ప్రధానోపాధ్యాయురాలు శైలజ ద్వారా అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. విద్యాబోధన విషయంలో అలక్ష్యం చేయరాదని అన్నారు. సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు. జెసి వెంట తహసిల్దార్ దామోదర్, నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి, ఆర్ఐలు రమేష్, నర్సింలు తదితరులు ఉన్నారు.

# సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్ గా మార్పు

రాజాపేట, నవంబర్ 27 (ప్రభాతవార్త)

రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మారుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకులు బల్ల యాదేశ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ లు వివరాలు చెప్పారు. ఈ సంవత్సరం లేదా వచ్చే సంవత్సరం నుండి పాఠశాల తరపున ఇచ్చే ప్రతి ధ్రువీకరణ పత్రం తోపాటు తీసి మెమోలు కూడా ఎస్ ఎస్ ఎన్ ఎమ్ జెడ్పిహెచ్ఎస్ రఘునాథపురం పేరుతో విడుదల చేయనున్నట్లు తెలిపారు. గతంలో రఘునాథపురం గ్రామంలో ఎస్ఎస్సి వరకు విద్యా బోధన




ఉండాలనే ఉద్దేశంతో సంగిశెట్టి నరసయ్య తనకున్న రెండు ఎకరాలకు పైగా విలువైన స్థలాన్ని ఉన్నత పాఠశాలకు అందజేస్తూ పాఠశాలను కూడా నిర్మించి తన ఔన్నత్యాన్ని, దాతృత్వాన్ని, విద్యపై ఉన్న అమితమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య గౌడ్ బల్లయాదేశ్ లతోపాటు గ్రామ పెద్దలు నాయకులు యువకులు, మహిళలు ప్రజలు మరోసారి సంగిశెట్టి నరసయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం అభినందనీయం

తుర్కపల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త ,

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం అభినందనీయమని ఎస్ఐ తక్యుద్దీన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో దాతలు గుగులోతు మహేందర్, శ్రీకాంత్ ,గుండెబోయిన బాల మల్లేష్ లు స్పోర్ట్స్ యూనిఫామ్ విద్యార్థులకు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నప్పుడే విద్యలో రాణించగలుగుతారని అన్నారు. పాఠశాల విద్యార్థులందరూ మంచి ఉన్నత స్థానంలో ఉండే విధంగా చదువుకోవాలని అన్నారు. పాఠశాలకు తన వంతు సహకారంగా కంప్యూటర్ ప్రింటర్ను బహుకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ములకలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూష రాణి పాఠశాలకు కంప్యూటర్ను బహుకరించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు ఇస్తున్న సహకారాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు



చక్కగా వినియోగించుకొని అభివృద్ధిలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, గ్రామ యువజన నాయకుడు గుండెబోయిన బాలమల్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కే శ్రీశైలం, ఎస్ భాను లత, అంగన్వాడీ టీచర్ తునికి సులోచన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కొమ్ము వెంకన్న

మద్దిరాల /నవంబర్ 27:(ప్రభాతవార్త :

తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము వెంకన్న ఎన్నిక య్యారు. గతంలో 1990లో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా, 1995లో రైతు మిత్ర సంఘం అధ్యక్షులుగా, 2006 నుండి గ్రామ సర్పంచ్ గా, 2022 నుండి నేటి వరకు మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా, 2024 లో



తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్ని కయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు కు,గ్రామ శాఖ అధ్యక్షులు తీకుళ్ల సుధాకర్ రెడ్డి, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మామిడి వెంకన్నకు ధన్యవాదాలు తెలిపారు.

# గంధం ఊరేగింపును విజయవంతం చేయాలి

ఆలేరు, నవంబర్ 27 (ప్రభాతవార

ఈనెల 29న ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న గంధం ఊరేగింపు ఉత్సవాన్ని విజయవంతం చేయాలని దర్గా సంరక్షకులు హజరత్ మదర్ హుస్సేన్ హలీ బీద ని మధు కుమార్ కోరారు. బుధవారం ఆలేరు పట్టణ



కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ఆలేరు పట్టణంలోని నాలుగో వార్డ్ కాటమయ్య నగర్ లోని బీద ని మధు కుమార్ ఇంటి దగ్గర నుండి రామసముద్రం బైపాస్ రోడ్డులో గల జిందాషా మదర్ బాబా దర్గా వరకు గంధం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మొదటి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వైస్ చైర్మన్ మొరిగాడి




# నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులకు కనీస బేసిక్ పే చెల్లించాలి

తుర్కపల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త



కేజీబీవీ పాఠశాలలో పనిచేసే టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులకు కనీస బేసిక్ పే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఐటికాల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల కేజీబీవీ పాఠశాల మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు అన్నిటిని వారికి కూడా కలగజేయాలని అన్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులు లాగా అన్ని సౌకర్యాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిలువేరు మహేష్ ,టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు పెద్ది బిక్షమయ్య, కేజీబీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల లక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అనిత ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :

ఈ నెల 30వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీజేపీ నేత దాసరి మల్లేశం అన్నారు. బుధవారం బీజేపీ ఆలేరు అసంబ్లీ విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శీను అధ్యక్షతన యాదగిరిగుట్టలో మయూరి గ్రాండ్ లో ఈ సందర్భంగా దాసరి మల్లేశం మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకిరాకముందుకు 6 గ్యారెంటీలు420 హామీలు ఇచ్చి ఏది అమలు చేయకుండా విజయోత్సవాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజలకు తీసుకెళ్లడానికి ఈనెల 30 నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ అశోక్ గౌడ్,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్రజనరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జాంగిర్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, అచ్చయ్య, రచ్చ శ్రీను, చిరిగే శ్రీను, దావేపల్లి శ్రీను, బొట్టు కృష్ణ, మాధురి, రాజేందర్ రెడ్డి, కర్రె ప్రవీణ్ , గుంటుపల్లి సత్యం, గజరాజు, కాశీనాథ్, పూజారి కుమారస్వామి, తొండ కృష్ణ, చిలుమూల రవీందర్ రెడ్డి, శత్రు నాయక్,నంద గంగేష్,దయ్యాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

రాజాపేట, నవంబర్ 27 (ప్రభాతవార్త

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ బుధవారం చేపట్టారు. డిసెంబర్ 1వ, తేదీన సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన విజయవంతం చేయాలని పంబ కరుణాకర్ కోరారు.



# ఘనంగా ఆర్యవైశ్య వనభోజన కార్యక్రమం

**గరిడేపల్లిలో వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు**

*గరిడేపల్లి, నవంబర్ 27, (ప్రభాతవార్త)*

:కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే మండల ఆర్యవైశ్య సంఘం, గ్రేటర్ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో కార్తీక వనభోజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు విష్ణు సహస్రనామం లలిత సహస్రనామం పారాయణ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో ఉన్న నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రముఖ దేవాలయాలు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి, భద్రాది రామయ్య, మట్టపల్లి లక్ష్మీనరసింహ దేవాలయాల తో పాటు తెలంగాణలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలైన దేవాలయాల్లో నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరారు. వనభోజనాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆటపాటల



సాంస్కృతిక కార్యక్రమాల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, పైడిమర్రి నరసింహారావు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ధనలక్ష్మి, శ్రీరంగం ప్రసాద్, గుంటూరు రాము, ముచ్చర్ల గోపాలకృష్ణ, తాటికొండ లక్ష్మయ్య, ఒరుగంటి వీరస్వామి, సురేష్, పోలిశెట్టి శ్రీనివాస్, శ్రీరంగం రత్నాకర్, పలువురు ఆర్యవైశ్య మహిళలు, వాసవి, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*గరిడేపల్లి, నవంబర్ 27, (ప్రభాతవార్త :*

సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామాలలో మహాసభలకు సంబంధించిన కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. 12 సంవత్సరాల క్రితం సూర్యాపేట పట్టణం సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు ఆతిథ్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈనెల 29, 30, డిసెంబర్ 1న జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని



కోరారు. ఈకార్యక్రమంలో నందిపాటి మట్టయ్య, మండవ సైదులు, చామకూరి వెంకటప్పయ్య, శ్రీనివాస్, జాన్ మమ్మద్, మీరంబి, బిక్షం, నాగరాజు, రాములమ్మ, పాల్గొన్నారు.

## దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి

*హుజూర్ నగర్ రూరల్ , నవంబరు 27, (ప్రభాతవార్త):*

ఈ నెల 29 న సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న దీక్షా దివస్ లో నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని అమరవరం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన తీరును రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల లాంటి చారిత్రక సంఘటనల ను వివరించేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణ మలిదశఉద్యమ చారిత్రక ఘట్టానికి నాంది పలికిన 29 నవంబర్ 2009 న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ను యాది చేసుకుంటూ నేటి యువతకు , ప్రజలకు ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని నింపేలా అప్పటి సంఘటనలను ఉద్యమ ఘట్టాలను వివరించనున్నట్లు చెప్పారు . అదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.



# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

*ఖమ్మం రూరల్, నవంబర్ 27 ప్రభాత వార్త :*

జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు.పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

## ఉపాధి హామీ నిధులతో పశువుల కొష్టాల నిర్మాణ పనులు ప్రారంభం

*మేళ్లచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త*



మండలంలోని వెంకట రామాపురం గ్రామంలో బుధవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రైతులకు పశువుల కొష్టాల నిర్మాణ పనులుప్రారంభించారు. సన్నకారు చిన్న రైతులకు ప్రభుత్వం ఉపాధి నిధులతో పశువుల కొష్టాల నిర్మాణ పనులను జరుపుతున్నారు. పశువుల కొష్టాలకు నిర్మాణ పనుల కు సరిపోను ఉపాధి హామీ నిధులను రైతులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్కుమార్, బేత సర్వారెడ్డి, గోపి, అశ్విని, సాముల కుమారి, మీరాబి, నాగరాజు, శంభమ్మ, విజయ, రాంరెడ్డి, కోటేశ్వరితోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీవిజయ గణపతి స్వామివారి సన్నిధిన ఘనంగా కార్తీక అర్చనలు

*మేళ్లచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వర ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో బుధవారం కార్తీక అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు,కార్తీక దీపోత్సవములు, దీప ప్రార్థనలు, ఆకాశ దీపోత్సవములు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనంజయశర్మ, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్కు కందిబండ సైన్స్ ఉపాధ్యాయుడు జాఫర్ ఎంపిక

*మేళ్లచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త*



స్థానిక మండల విద్యాశాఖాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ జాతీయ పరిశోధన శిక్షణ సంస్థ డిల్లీ మరియు కేంద్ర అణుశక్తి శాఖ సంయుక్తంగా అస్సాం రాష్ట్రంలోని ఐఐటి గౌహతిలో నవంబర్ 30వ తేది నుండి డిసెంబర్ 3వ తేది వరకు నాలుగు రోజులపాటు జరగనున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్కు మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడుషేక్ జాఫర్ ఎంపిక అయ్యారని తెలిపారు. భారత ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ దేశ స్థాయి నాలుగు రోజుల శిక్షణ సదస్సులో పాల్గొనేందుకు జాఫర్ అర్హత లభించడం, ఎంపిక కావడం మేళ్లచెరువు మండలం అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా జాఫర్ను అభినందించి ఆశీర్వదించారు. ఈ సమావేశంలో జి.అనిల్కుమార్, పొనగండ్ల నారపురెడ్డితోపాటు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం పగుడాల దేవేందర్‌రెడ్డి-భవానీ దంపతులు వారి కుమారులు శ్రీకాంత్‌రెడ్డి, ఆకాష్‌రెడ్డిలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, చింతల సుధాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుధీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహ, కుంటల శశికాంత్, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహ, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.



# బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా 7వ రోజు బుధవారం కానుగు శేఖర్-విజయలక్ష్మీ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహ, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉప్పాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్ సాగర్ తదితరులున్నారు.



# చౌటుప్పల్ మున్సిపాలిటీలో 99 శాతం అయిన సమగ్ర ఇంటింటి సర్వే

## మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే చౌటుప్పల్ మున్సిపాలిటీలో నేటి వరకు 99 శాతం పూర్తి అయ్యిందని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో కొన్ని అనివార్య, అవాంతరాల మధ్య సర్వే చేయించుకోని వారు మున్సిపాలిటీ కార్యాలయం, లేదా వార్డుల్లోని అధికారులను లేదా ప్రత్యేక చరవాణి నెం. 9848391286 ద్వారా తమ వివరాలను తెలిపి నూరు శాతం సర్వే అయ్యేలా తమకు సహకరించాలని కోరారు.

చౌటుప్పల్ మండలంలో...చౌటుప్పల్ మండలంలో 98 శాతం పూర్తి అయ్యిందని ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో 9వ తేదీన ప్రారంభించిన సర్వేలో మొత్తం 103 మంది ఎన్యుమరేటర్లు 14482 ఇండ్లను సందర్శించి ఆయా కుటుంబాల సర్వేనుల చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వాహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా, అదే విధంగా మీరు అందుబాటులో లేకపోవడం, ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భాల్లో సర్వేల్లో నమోదు కాని కుటుంబాల వారు వెంటనే తమకు సహకరించి నూరు శాతం సర్వే పూర్తి చేసేలా తమకు సహకరించాలని కోరారు.

# బాచిమంచి గిరిబాబు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 27 (ప్రభాతవార్త)

బాచిమంచి గిరిబాబు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్యలు అన్నారు. దివంగత బాచిమంచి గిరిబాబు ప్రథమ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి వారు మాట్లాడుతూ గిరిబాబు బ్రాహ్మణ సంఘం నేతగా, వార్డు సభ్యునిగా హుజూర్‌నగర్ ప్రాంతంలో పని చేసి మచ్చలేని నాయకుడిగా పేరుగాంచి గత ఏడాది 27న అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన కాంగ్రెస్ పార్టీకి, పట్టణ అభివృద్ధికి చేసిన సేవల ను, ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, వై స్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావణ్‌కుమార్, అజీజ్‌పాషా, సైదామేస్త్రీ, వల్లపుదాసు కృష్ణగౌడ్, అబ్దుల్ మజీద్, పాశంకోటమ్మ, లచ్చిమళ్ల నాగేశ్వరరావు, దాసరి పున్నయ్య, సింగారపు సైదులు, సోమనబోయిన శంభులింగం, ఇట్టిమళ్ల శ్రీను, ములకలపల్లి సీతయ్య, కోలపూడి యోహాన్, సమ్మెట సుబ్బరాజు, క్రాంతికుమార్, ముస్తాఫా, బ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 1న హలో మాల ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి కదలండి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 27 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మాలలందరు డిసెంబర్ 1న జరిగే మాలల ఆత్మగౌరవ సింహగర్జనలో భాగంగా జరిగే ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని గోవిందపురంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆత్మగౌరవ సభ పోస్టర్లు, స్టిక్కర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ మాలలు వర్గీకరణ పేరుతో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడానికి ఇంటికి ఒకరు చొప్పున హైద్రాబాద్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రాబోయే కాలంలో వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేసేందుకు ఎవరు ప్రయత్నించినా రాజకీయంగా వారికి తమ సత్తా తెలుపుతామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘ నాయకులు ఇట్టిమళ్ల బెంజిమన్, గొట్టెముక్కల రాములు, ఇట్టిమళ్ల శ్రీను, దాసరి పున్నయ్య, కందుల వెంకటేశ్వర్లు, పాశంనర్సింహారావు, ఇట్టిమళ్ల వినోద్, పాలడుగు రాజు, దాసరి రాములు, కె.స్వామి, అంబేద్కర్, కొప్పుల ప్రసాద్, బెనర్జీ, బాబు, లచ్చునర్సు, భిక్షం, నాగయ్య, ఏసు,గురవయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వార్త

# అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా కోటి దీపోత్సవ వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసంను పురస్కరించుకుని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, ట్రినిటీ స్కూల్ యాజమాన్యం సహకారంతో దేవాలయంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య హాజరై కోటి దీపోత్సవాలను వెలిగించి వేడుకలను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో పట్టణ మహిళలు పాల్గొని దీపోత్సవాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్‌గుప్తా, వ్యవస్థాపక ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, అయ్యప్ప గురుస్వాములు తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, శ్రీను, గుర్రం వెంకటేశం, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కెవి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిళ్ల సంధ్యారాణి, సింగిరెడ్డి రజిత, మామిడి వెంకటమ్మ, పోలోజు జయశ్రీ, కూసుకుంట్ల పావని, శాగ మల్లమ్మ, కీర్తి, సింగిరికొండ శైలజ, పార్శి నిఖిత, జూకంటి రేవతితో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మైసూర్‌లో సహకార సంఘాల పనితీరు పరిశీలన

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 27 (ప్రభాతవార్త)



ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన 60 మంది సహకార పరపతి సంఘాల చైర్మన్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఈ నెల 24 నుంచి 29 వరకు కర్నాటక రాష్ట్రంలోని సహకార సంఘాల పనితీరులో భాగంగా ఎడ్యుకేషన్ టూర్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం కర్నాటక రాష్ట్రంలోని మైసూర్ జిల్లా నందిపుర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, వారు అందిస్తున్న రుణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్‌యాదవ్, రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, దొండపాడు పిఏసిఎస్ చైర్మన్ కోటిరెడ్డి, మేళ్లచెరువు పిఏసిఎస్ చైర్మన్ శంభిరెడ్డి, మఠంపల్లి పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య, బిల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి తదితర సహకార సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలి

తుర్కపల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త)

ఆలేరు నియోజకవర్గంలో అహర్నిశలు అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సామాజిక పరంగా కుర్మా యాదవ్ లు రాష్ట్ర ప్రభుత్వ మంత్రి పదవిలో లేరని, ముఖ్యమంత్రి యాదవుల కోటాలో బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై సమస్యలపై పోరాడిన నాయకుడు, అనునిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకుడు ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు

# వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారంను అందించాలి :

## జిల్లా కలెక్టర్ హనుమంతారావు

### నారాయణపురంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసిన కలెక్టర్

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 27 (ప్రభాతవార్త)

ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో భోజనం అందించాలని, తేడా వస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హనుమంతారావు అన్నారు. సంస్థాన్‌నారాయణపురంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో బుధవారం రాత్రిబస చేశారు. పాఠశాలకు సాయంత్రం 5 గంటలకు వచ్చిన కలెక్టర్ పాఠశాల ఆవరణ మొత్తం కలియ తిరిగి విద్యార్థులకు అందించే భోజనం, రోజువారి దినచర్యలను కలెక్టర్ ఆరా తీశారు. హాస్టల్ పరిసరాలను, వంట గదిని, పిల్లలు చదువుతున్న విధానాన్ని, కూరగాయలను, రోజువారి మెనూను, విద్యార్థులు ఉండే గదులను, మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు. వంట గదిని కలెక్టర్ పరిశీలించారు. వంట తయారు చేసే విధానాన్ని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారి సమస్యల ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. స్టోర్ గదిలో ఉన్న కంది పప్పు, బియ్యం, చింతపండు, కారం, ఉప్పు, గుడ్లు, కూరగాయలు తదితర వంట సరుకులను కలెక్టర్ స్వయంగా సందర్శించి తనిఖీ చేశారు. నాసిరకం బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు సరఫరా జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. నాణ్యమైన సరుకులు వాడని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆహారం అందించే విషయంలో ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వంటకు వాడుకునే నీటిని ట్యాంక్ నుంచి వాడుతున్నారా లేదా ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ నుంచి నీటిని వాడుతున్నారా అని ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి విద్య విధానంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి కావాల్సిన సలహాలు, వాటి పరిష్కారానికి కావాల్సిన సలహాలు, సూచనలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో మమేకం అయ్యి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. రోజు దినసరి చర్యలను తెలుసున్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో 10/10 జీపిఏ సాధిస్తారని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలని, ప్రత్యేక తరగతిలో ఈ సారి నూరు శాతం ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు ఎంతో ఆశ పెట్టుకున్నారని, వారి ఆశలను సాధించేలా ఉపాధ్యాయులు సూచనలను పాటిస్తూ అంకిత భావంతో విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా ఉంటు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చలి తీవ్రత అధికంగా ఉన్నందున విద్యార్థులకు దుప్పట్లను, కుర్చీలను కలెక్టర్ పంపిణీ చేశారు. వార్డెన్లు తప్పని సరిగ్గా హాస్టల్‌లోనే ఉండాలన్నారు. హాస్టల్‌కు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాస్టల్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి జైపాల్‌రెడ్డి, తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ నర్సింగ్‌రావు, ఎంఇఓ గోళి శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# దీక్షా దివాసు విజయవంతం చేయండి .

మోత్కూర్ నవంబర్ 27 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నిర్విరామంగా కృషిచేసి నవంబర్ 29వ తన ప్రాణ అడ్డంపెట్టి ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ రోజు నవంబర్ 29న దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణితం యాకూబ్ రెడ్డి కోరారు మంగళవారం అయిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం 2001 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని అడ్డంపెట్టి ఆమరణ దీక్ష చేపట్టిన నవంబర్ 29 దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయం చేయాలని కోరారు యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని టిఆర్ఎస్ శ్రేణులు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు కృషి చేయాలి

## - సిఐ జి.చరమందరాజు

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 27 (ప్రభాతవార్త)

సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలించడం కోసం విద్యార్థులు పోలీస్ శాఖతో కలిసి కృషి చేయాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని చైతన్య హైస్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు నిర్మూలన, గంజాయి, డ్రగ్స్, మత్తు మందుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావం గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత ఆండ్రాయిడ్ మొబైల్స్ వాడుతున్న ప్రజలు సైబర్ మోసాల బారినపడి బ్యాంకు ఖాతాలో ఉన్న



నగదును పోగొట్టుకుంటున్న సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. మొబైల్ ఫోన్లకు వచ్చే అపరిచిత కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్త అవసరమని అన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటిఎం కార్డ్ నెంబర్, ఓటిపి లాంటివి ఇతరులకు తెలపవద్దన్నారు. మొబైల్ ఫోన్లలో వచ్చే బ్లూ లింక్‌లను, అనుమానిత మెసేజ్‌లకు స్పందించవద్దని హెచ్చరించారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే 1930 నెంబర్‌కు కాల్ చేసి తెలపాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల విషయాలపై అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఇటీవల కాలంలో మత్తు మందుకు, డ్రగ్స్, గంజాయి లాంటి వాటికి విద్యార్థులు, యువకులు బానిసలుగా మారుతున్నారని వీటిని అవగాహనతో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. వాహనాలు నడిపేట

ప్పుడు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. మొబైల్ ఫోన్లకు సామాజిక మాధ్యమాల అకౌంట్లకు బలమైన రక్షణ పాస్‌వర్డ్‌లు పెట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం సాంస్కృతిక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు చైతన్యం కలిగించారు. ఈ కార్య క్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి, ఏఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ నాగరాజు, నరేష్, కళాబృందం సభ్యులు ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, ఈశ్వరాచారి, కృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నా రు.



# బడాబాబుల ప్రోద్భలంతోనే డ్రగ్గ్ తయారీ

## -సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి

## -బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామంలో ఉన్నటువంటి యాదాద్రి ఫార్మసిటికల్స్ కంపెనీ తయారైనటువంటి 120 కిలోల నిషేధిత డ్రగ్స్ దొరకడంతో విస్మయానికి గురైన బీజేపీ కంపెనీ వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ ... మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి యాదాద్రి ఫార్మసిటికల్స్ కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారై వివిధ రాష్ట్రాలకు ఎగుమతి చేయడం చాలా తీవ్రమైన చర్య అని, యువతను మత్తుకు బానిస చేస్తూ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నటువంటిని డ్రగ్స్ ను నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. టోల్గేట్ వద్ద పోలీసు వారు సుమారు రూ.24 కోట్ల విలువచేసేటువంటి డ్రగ్స్ ను పట్టుకోవడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా అలజడి రేగిందని, ఇంత మొత్తంలో డ్రగ్స్ మా ప్రాంతంలో పట్టుబడడం బాధాకరమైన అంశం అని, రాష్ట్రంలోని వివిధ నిఘా సంస్థలు అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ యొక్క నిషేధిత డ్రగ్స్ లో పెద్దలు చేయి ఉందని గత పాలకులు ప్రస్తుత పాలకులు కూడా దీంట్లో ప్రమేయం ఉందని లేకుంటే ఇంత పెద్ద ఎత్తున ఉత్పత్తి సాధ్యం కాదని అన్నారు. ఇదే కంపెనీ గతంలో ప్రవాహా లాబరేటరీ పేరు మీద ఉన్నదని, అది మూతపడిన అనంతరం పేరు మార్చి ఇలాంటి పనులు చేస్తుంటే సంబంధిత శాఖల అధికారులు ఉండి ఏం చేస్తున్నట్టు అని నిలదీశారు. వీటి పై నియంత్రణ లేకపోవడం వల్ల యువత మత్తు కి బానిసలై తమ జీవితానికి కోల్పోతున్నారని, ఇంత పెద్ద ఎత్తున సంఘటన జరిగినా కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని, ఇప్పటికైనా సెట్టింగ్ జడ్జితో విచారణ చేయించి దీని వెనక ఉన్నటువంటి పెద్ద శక్తులు ఎవరో సమాజానికి తెలియజేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదు రచ్చయ్య, బిజెపి మండల అధ్యక్షులు గుంటి పల్లి సత్యం, పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, పట్టణ కార్యదర్శి ఆకుల చంద్రమోళి, జిల్లా భానుచందర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్, రైతు మోర్చా అధ్యక్షులు సుడిగు రాజిరెడ్డి, పలుగుల సురేష్ ,అజయ్ ,శివరాత్రి శ్రీశైలం ,బండ కింది సాయి ,గాదె వంశీ, కర్ర బీరు మల్లయ్య,కమిటీకారి కృష్ణ , గోపగాని ప్రసాద్ ,నరేష్ ,శివరాత్రి వంశీ ,భీమా గాని శ్రీకాంత్ ,ఏమ్మా మహేష్ భోగ అజయ్ ,సుదగాని శివ ,సంద ప్రవీణ్ .పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసిన కాంగ్రెస్ నాయకులు.

మోత్కూర్ నవంబర్ 27 (ప్రభాతవార్త.

మోత్కూర్ మండలం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి సన్మానించారు ఈ సందర్భంగా మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నూతనంగా ఎన్నికైన ఎండి సమీర్ ను ఆయన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ జినుకల కనకయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న వెంట నాగేష్ బీసు శ్రవణ్ గద్దం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# రైతులకు పంటలపై అవగాహన ఏది?

**ఏ పంటలు వేయాలి, ఏ మందులు వాడాలి తెలియక అయోమయంలో రైతన్నలు**

**గ్రామాలలో పంటలపై అవగాహన సదస్సులు కరువు**

**రైతన్నలకు అడుగడుగున కష్టాలు, నష్టాలు తప్ప మిగిలింది ఏమీ లేదని పలువురు ఆగ్రహం**

*దేవరకొండ, ప్రభాత వార్త, నవంబర్ 27:*


పంటల సాగుపై రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం, అధికారులు గ్రామాలలో సమావేశాలు నిర్వహించడం లేదు. దీంతో సాగు పై రైతులకు అవగాహన కరువైంది. నకిలీ విత్తనాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, భూసార పరీక్షలు, ఏ పంటలు వేయాలనే వాటిపై రైతులకు అధికారులు అవగాహన కల్పించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం కాని అధికారులు కాని ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏ పంటలు వేయాలి, ఏ మందులు వాడాలి తెలియక రైతుల్లో అయోమయం నెలకొంది. రైతులు వ్యవసాయంలో అధిక దిగుబడి పొందడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. కాని ప్రతి సంవత్సరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయవలసి ఉండగా వీటిపై దృష్టి సారించకపోవడంతో. ఏ పంట వేసుకోవాలనే విషయాలు తెలవని రైతులంతా వరి, పత్తి , వేరుశనగ పంటల సాగు పై దృష్టి పెడుతున్నారు. ఈ సాగు విధానం వలన తెగుళ్ల బెడదతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి, గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి భూసార పరీక్షల గురించి , పంటల మార్పిడి, పంటలను ఆశించే చీడపీడల నివారణ, వివిధ శాఖల నుండి రైతులకు అందించే రాయితీలు, వితనోత్పత్తికి సంబంధించిన తదితర విషయాలపై రైతులు నష్టపోకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం



ఎంతైనా ఉందని దేవరకొండ నియోజకవర్గంలో పలువురు మేధావులు అబి .ప్రాయం వ్యక్తం చేస్తున్నారు, రైతే రాజు, రైతు దేశానికి వెన్నెముక అని ప్రభుత్వాలు చెప్పడమే కానీ పూర్తిస్థాయిలో రైతన్నలకు మేలు జరగడం లేదని ,అడుగడుగునా కష్టాలు, నష్టాలు తప్ప మిగిలింది ఏమీ లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,

రైతు వేదికలు ఉన్నా లేనట్టే రైతులకు పంటల సాగు పై అవగాహన కల్పించేందుకు అనుకూలంగా గత ప్రభుత్వం వ్యవసాయ క్లస్టర్లుగా విభజించి క్లస్టర్ కు ఒక రైతు వేదికను నిర్మించడం జరిగింది. కానీ 4 లేదా 5 గ్రామాలకు కలిపి ఒక రైతు వేదిక ఉండడంతో అధికారులు రైతు వేదిక ఉన్న గ్రామాలలో నలుగురు, ఐదుగురు రైతులతో తూతూమంత్రంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరు



**ఎమ్మార్పీ ధర కంటే అదనంగా బాదుడు**

**అధిక ధరలతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ చిన్న వయసులోనే మద్యం**

**సేవిస్తూ నిరుపేద కుటుంబాలకు భారం వివిధ వాహనాలలో గ్రామాలకు**

**మద్యం సరఫరా**

**ఎటువంటి అనుమతులు లేకుండా నియోజకవర్గంలో**

**విచ్చలవిడిగా బెల్ట్ షాపులు**

**కిరాణం షాపు ముసుగులో మద్యం సీసాల అమ్మకం**

**జాడ లేని సంబంధిత అధికారుల తనిఖీలుదేవరకొండ,**

*ప్రభాతవార్త, నవంబర్ 27:*

పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా కోనసాగుతుంది, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి, గ్రామాలు, తండాలలో పుట్టగొడుగుల బెల్టు దుకాణాలు పుట్టుకొస్తున్నాయి, నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతుంది, కొన్ని సందర్భాలలో వైన్స్ షాపులు బంద్ ఉండడంతో పాటు, వివిధ పండుగల సందర్భంగా కూడా గ్రామాలలో అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు మద్యం విక్రయించి బెల్టు యజమానులు జేబులు నింపుకుంటూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు, గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులు ఉదయం మొదలుకొని అర్థ రాత్రి వరకు సమయం ఎంతైనా సరే మద్యం దొరుకును అనే తరహాలో అందుబాటులో ఉంటుంది, నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు సమాచారం, పగలు రాత్రి అనే తేడా లేకుండా బెల్ట్ షాపు యజమానుదారులు స్థానికంగా ఉన్న వైన్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు, బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి, పలువురు ఇంటిలోనే మద్యం బాటిల్లను దాచి అవసరమైన వారికి ఒక్కొక్కటిగా తీసుకువచ్చి ఇస్తున్నారు, పలు గ్రామాలలో కిరాణా దుకాణంలో ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు అమ్ముతూ కిరాణం షాపు ముసుగులో మద్యం సీసాల అమ్ముతున్నారు, గ్రామాలలో రాత్రి

పగలు తేడా లేకుండా మద్యం లభించడంతో వినియోగదారులు జేబులు ఖాళీ చేసుకొని అనారోగ్యం బారిన పడుతున్నారు, ముఖ్యంగా యువత

మద్యానికి బానిసై చెడు అలవాట్లకు పాల్పడుతున్నారు, అతి చిన్న వయసులోనే మద్యం సేవిస్తూ నిరుపేద కుటుంబాలకు భారమవుతున్నారు, రోజురోజుకు గ్రామాలలో బెల్టు షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి,

# సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి

**...ఆహారం కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి**

**...సర్వే డేటా ఎంట్రీ పటిష్టంగా చేయాలి**

**...పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల తనిఖీ**

**...జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*మునుగోడు,27నవంబర్,ప్రభాతవార్త:*

సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.బుధవారం కలెక్టర్ మునుగోడు మండలంలోని వివిద గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తనిఖీ చేశారు.ముందుగా మండలంలోని జమస్తాన్‌పల్లి గ్రామంలో నర్సరీని





ప్రారంభించి మాట్లాడుతూ నర్సరీల్లో పండ్ల మొక్కలతోపాటు ఔషధమొక్కలు, అన్ని రకాల మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.సరైన తేమశాతంతో వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు.రైతులు నాణ్యతాప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు.అనంతరం కలెక్టర్ మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి వంటగదిని ,డైనింగ్‌హాల్,స్టోర్‌రూంను తనిఖీ చేశారు.వంటగదిలోనే పాత్రలు శుభ్రం చేయకుండా ఇతర చోట పాత్రలను శుభ్రం చేయాలని, ఎప్పటికప్పుడు వంటగది శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ,ఎట్టి పరిస్థితుల్లో ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను,వంట నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం ఆమె మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ కేంద్రాన్ని తనిఖీ డేటా ఎంట్రీని పరిశీలించారు.కాగా ఇప్పటివరకు 55 శాతం డేటా ఎంట్రీ పూర్తికాగా,ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో శేఖర్‌రెడ్డి, డిపివో మురళి,తహసీల్దార్ నరేందర్,ఇంచార్జీ ఎంపిడివో విజయభాస్కర్,పంచాయతీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి,ఎంపివో స్వరూపరాణి, వ్యవసాయ అధికారిణి పద్మజ, మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి,పంచాయతీ కార్యదర్శి సరిత,తదితరులు ఉన్నారు.

## మెరుగైన వైద్యం అందించండి: ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త*

తీవ్ర అనారోగ్యానికి గురై నల్లగొండ ఐకాన్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న మిర్యాలగూడ పట్టణంలోని వినోభానగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులుకోడిరెక్క శౌరి, వీరస్వామి, జె.లింగయ్యలకు మెరుగైన వైద్యం అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. బుధవారంఅయన అక్కడ వారిని పరామర్శించి అరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న చికిత్స, వారి అరోగ్య పరిస్థితులపై వైద్యులతోమాట్లాడారు. అయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, కోడిరెక్క కిరణ్‌కుమార్‌లున్నారు.